Crime Mirror
QR Code
https://epaper.crimemirror.com/

# క్రైమ్ మిర్రర్®
Voice of Anti Corruption

హైదరాబాద్
11-4-2025
వెల: రూ.5/-
పేజీలు: 10+10
సంపుటి:13
సంచిక: 153

PUBLISHED FROM HYDERABAD CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## సర్కారు బరితెగింపు

- కంచ గచ్చిబౌలిలో జీవ విధ్వంసం చేసింది
- సీఎం రేవంత్‌రెడ్డిపై కఠిన చర్యలు తీసుకోవాలి
- కేంద్ర సాధికార కమిటీతో బీఆర్ఎస్ బృందం
- పర్యావరణ ఉల్లంఘనలపై హరీశ్‌రావు తదితరుల నివేదిక

హైదరాబాద్: హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ (హెచ్‌సీయూ)లో వేలాది చెట్లను నరికి, జింకలను చంపి జీవ వైవిధ్యా న్ని విధ్వంసం చేస్తున్న తీరు ప్రభుత్వానికి ఎందుకు కనిపించడం లేదని బీఆర్ఎస్ ఎమ్మెల్యే, మాజీ మంత్రి హరీశ్‌రావు ప్రశ్నించారు. కంచ గచ్చిబౌలి



మిగతా 2లో

## ఎన్ఐఏ అదుపులో రాణా

26/11 ముంబై దాడుల సూత్రధారి భారత్‌కు తరలింపు
ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు న్యాయమూర్తి ఎదుట హాజరు
20 రోజులపాటు తమ కస్టడీ ఇవ్వాలని ఎన్ఏఐ వినతి
ఉత్తర్వును రిజర్వ్ చేసిన జడ్జి చందర్‌జిత్ సింగ్

న్యూఢిల్లీ: ముంబై ఉగ్రవాద దాడుల సూత్రధారుల్లో ఒకడైన తహవ్వుర్ హుస్సేన్ రాణాను ఎట్టకేలకు ఇండియాకు తీసుకొచ్చారు. అతడిని ఎప్పుడు తీసుకొస్తారు? ఎలా తీసుకొస్తారు? అన్నదానిపై ఉత్కంఠకు తెరపడింది. భారత దర్యాప్తు అధికారులు అమెరికా నుంచి ప్రత్యేక విమానంలో





## యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్: రేవంత్

ఎన్టీఆర్ బ్రాండ్ 2 కిలోల బియ్యం,
చంద్రబాబుకు ఐటీ, రైతు బాంధవుడిగా
వైఎస్సార్, వారిలాగే నాకూ ఓ బ్రాండ్
మహాత్ముడి స్ఫూర్తితో రూపకల్పన
తరగతి గదుల్లోనే దేశ భవిష్యత్తు
అంతర్జాతీయ ప్రమాణాలతో ప్రభుత్వ
బడుల్లోనూ ప్రీస్కూల్ విధానం తీసుకొస్తాం

2లో

## ఒప్పందాలు క్షేత్రస్థాయిలో
# అమలు కావాలి



- ఉత్పత్తి ఎప్పుడు ప్రారంభిస్తారో కనుక్కోవాలి
- ఇప్పటిదాకా జరిగిన ఒప్పందాల పురోగతి ఏమిటి?
- ఎంత మందికి ఉద్యోగాలు వచ్చాయి?
- ప్రత్యేక పోర్టల్‌లో వివరాలు పొందుపరచాలి
- ఎస్ఐపీబీ భేటీలో చంద్రబాబు ఆదేశం
- ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకే భూములు

అమరావతి, 'ఒప్పందాలు కుదుర్చుకోవడం... పెట్టుబడులు రావడం మాత్రమే కాదు! పరిశ్రమలు ప్రారంభం కావాలి... ఆ ఫలితాలు క్షేత్రస్థాయిలో కనిపించాలి!' అని ముఖ్యమంత్రి చంద్రబాబు స్పష్టంచేశారు. అనుకున్న సమయానికి పరిశ్రమలు ఉత్పత్తిని ప్రారంభించడం చాలా అవసరమని తెలిపారు. గురువారం వెలగపూడి సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన రాష్ట్ర స్థాయి పెట్టుబడుల ప్రోత్సాహక మండలి (ఎస్ఐపీబీ) సమావేశం జరిగింది. ఏదైనా ప్రాజెక్టుకు ఆమోదం తెలిపినప్పుడే.. ఆ సంస్థ ఎప్పుడు ఉత్పత్తి ప్రారంభిస్తుందన్న తేదీపై స్పష్టత తీసుకోవాలని సీఎం చెప్పారు. దానికి అనుగుణంగా దశలవారీగా ప్రాజెక్టు పురోగతిని పర్యవేక్షించాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటి వరకూ ప్రభుత్వంతో ఒప్పందాలు చేసుకున్న ఎన్ని సంస్థలు ఉత్పత్తి ప్రారంభించాయి.. ఎంతమందికి ఉద్యోగాలు వచ్చాయనే

2లో



## విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నిర్వీర్యం

- విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నిర్వీర్యం
- సూపర్ సిక్స్ ఎగ్గొట్టేందుకు సాకులు
- వచ్చే ఎన్నికల్లో టీడీపీకి సింగిల్ డిజిట్ కూడా దక్కదు
- వైఎస్సార్‌సీపీకి బీజం కర్నూలులోనే
- విలువలు, విశ్వసనీయతే మన పార్టీ సిద్ధాంతం..
- చీకటి తర్వాత వెలుతురు తప్పకుండా వస్తుంది
- వైఎస్సార్‌సీపీ కార్యకర్త అంటే చంద్రబాబుకు వణుకు
- ప్రతి కార్యకర్తకు జగన్ 2.0 ఎలా ఉంటుందో చూపిస్తా



## టార్గెట్ చైనా ఎందుకంటే..!

'ప్రపంచ ఫ్యాక్టరీ' ముద్రను చైనా నుంచి తొలగించాలని చూస్తున్న ట్రంప్
అమెరికాకు ఫ్యాక్టరీలు బాటపట్టాలని అమెరికా అధ్యక్షుడు వ్యూహరచన
టారిఫ్‌ల మోత అందుకేనని నిపుణుల విశ్లేషణ

కాళ్లబేరానికి వచ్చిన కారణంగా డజన్ల కొద్దీ ప్రపంచదేశాలపై ఆంక్షల కత్తిని దింపకుండా 90 రోజులు ఆగుతానని అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ బుధవారం ప్రకటించారు. వాస్తవానికి బుధవారం నుంచే అన్ని దేశాలపై పెరిగిన టారిఫ్‌లు అమల్లోకి రావాల్సి ఉండగా ఆఖరి నిమిషంలో ట్రంప్ తన నిర్ణయాన్ని అనూహ్యంగా వాయిదా వేశారు. అయితే ఇందులో అనూహ్యమేమీ లేదని, ట్రంప్ అసలు లక్ష్యం ఈ దేశాలు కాదని, చైనాయే అసలు లక్ష్యమని కొందరు అంతర్జాతీయ వాణిజ్యరంగ నిపుణులు విశ్లేషిస్తున్నారు. వాళ్లు చెప్పినట్లు నిజంగానే ట్రంప్ కేవలం చైనా ఉత్పత్తులు, ఎగుమతి మార్కెట్‌పై కత్తిగట్టారా? అనే చర్చ ఇప్పుడు వాణిజ్యవర్గాల్లో మొదలైంది. దీనికి కొన్నేళ్ల క్రితమే బీజాలు పడ్డాయని తెలుస్తోంది. దాదాపు 13 ఏళ్ల క్రితంనాటి సంగతి. చైనా వాణిజ్య రాజధాని షాంఘైలో హఠాత్తుగా అంతర్జాతీయ వాణిజ్య సంబంధాల బలోపేతంపై

మిగతా 2లో

## కేంద్రం సన్నబియ్యం ఇస్తుందనేది అవాస్తవం..

- అక్కడి నుంచి వచ్చేది దొడ్డుబియ్యమే
- అది కూడా కొందరికే... దుష్ప్రచారాన్ని ప్రజాప్రతినిధులు సమర్థవంతంగా తిప్పికొట్టాలి
- అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు.. ప్రతి ధాన్యం గింజా కొంటాం: మంత్రి ఉత్తమ్

2లో



## నేడు, రేపు వానలు

విశాఖపట్నం: పశ్చిమ మధ్య, నైరుతి బంగాళాఖాతంలో అుల్పుపీడనం కొనసాగుతోంది. ఇది గురువారం అర్ధరాత్రి పశ్చిుుుమ మధ్య బంగాళాుఖాతం వైపుగా కదిలే అవకాుశం ఉంది. మరోవైపు.. పశ్చిుమ మధ్య బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనం దక్షిణ తమిళనాడు వరకూ విస్తరించింది. వీటి ప్రభావంతో




# సర్కారు బరితెగింపు

(మొదటి పేజీ తరువాయి)

భూముల్లో ప్రభు త్వం బరితెగింపు వైఖరి ప్రదర్శిస్తోందని మండిపడ్డారు. వందల ఎకరాల్లో చెట్ల నరికివేతకు బాధ్యులైన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితో పాటు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, పోలీసు అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కంచ గచ్చిబౌలి భూములను పరిశీలించేందుకు వచ్చిన కేంద్ర సాధికార కమిటీ చైర్‌పర్సన్ సిద్దాంత్‌దాస్, సభ్యులు చంద్రప్రకాశ్ గోయల్‌ను హరీశ్‌రావు నేతృత్వంలోని బీఆర్ఎస్ బృందం గురువారం కలిసింది. పర్యావరణ విధ్వంసంపై వినతిపత్రం సమర్పించింది. అనంతరం తెలంగాణ భవన్‌లో మాజీ మంత్రి సబిత ఇంద్రారెడ్డి, ఎంపీ వద్దిరాజు రవిచంద్ర, ఎమ్మెల్యే కాలేరు వెంకటేశ్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్, దేవీ ప్రసాద్‌తో కలిసి హరీశ్‌రావు మీడియాతో మాట్లాడారు.

**రేవంత్ మూడు జింకల చావుకు కారణమయ్యారు..**

'హెచ్‌సీయూ భూముల్లో ఏడు చట్టాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉల్లంఘించింది. వరుస సెలవు దినాలను అడ్డుపెట్టుకుని నిబంధనలు ఉల్లంఘించి పర్యావరణాన్ని విధ్వంసం చేసిన తీరును 11 పేజీల వినతిపత్రంలో వివరించడంతోపాటు 200 పత్రాలను కమిటీకి అందజేశాం. కంచ గచ్చిబౌలి భూముల్లో చెట్ల నరికివేతకు టీజీఐఐసీ పోలీసు విభాగానికి తప్ప ఏ ఒక్క ప్రభుత్వ శాఖకూ దరఖాస్తు చేయలేదు. పోలీసుల రక్షణలో జరిగిన విధ్వంసంతో మూడు జింకలు చనిపోగా, అనేక జంతువులు ఆవాసం కోల్పోయాయి. గతంలో జింకను వేటాడిన కేసులో సినీ నటుడు సల్మాన్ ఖాన్ జైలుకు వెళ్లాడు. మరి మూడు జింకల చావుకు కారణమైన రేవంత్‌పై ఏ తరహా చర్యలు తీసుకోవాలి' అని హరీశ్‌రావు పేర్కొన్నారు.

# కేంద్రం సన్నబియ్యం ఇస్తుందనేది అవాస్తవం..

హైదరాబాద్: దారిద్ర్యరేఖకు దిగువన ఉన్న నిరుపేదలందరికీ ఉచితంగా సన్నబియ్యం పంపిణీ చేస్తున్న ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదేనని, స్వతంత్ర భారత చరిత్రలో మొదటిసారి పేదలకు సన్నబియ్యం ఇస్తోంది కూడా తామేనని రాష్ట్ర పౌరసరఫరాలశాఖ మంత్రి ఎన్.ఉత్తమ్‌కుమార్‌రెడ్డి చెప్పారు. కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో సన్నబియ్యం పంపిణీ అవుతాయన్నది అవాస్తవమని, కేంద్రం నుంచి కేవలం దొడ్డు బియ్యం మాత్రమే వస్తాయని, అది కూడా కొందరికే పరిమితమని స్పష్టం చేశారు. ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు, కార్పొరేషన్ల చైర్మన్లతో జలసౌధ నుంచి ఆయన గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ మాట్లాడుతూ కేంద్రం సరఫరా చేస్తున్న దొడ్డుబియ్యం స్థానంలో రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకొని పేదలకు సన్నబియ్యం ఇస్తోందని, ఇందుకు 20 శాతం నిధులను అదనంగా వెచ్చిస్తున్నామని చెప్పారు. ఈ పథకం అమలుకు రాష్ట్ర ప్రభుత్వం ఏడాదికి రూ.13 వేల కోట్లు ఖర్చు చేస్తున్న విషయాన్ని ప్రజలకు వివరించాలని కోరారు. సన్నబియ్యం పంపిణీలో కేంద్రం వాటా కూడా ఉందనే దుష్ప్రచారాన్ని ప్రజాప్రతినిధులు ముక్తకంఠంతో తిప్పికొట్టాలని పిలుపునిచ్చారు. రాష్ట్రంలోని అర్హులైన నిరుపేదలకు తెల్ల రేషన్‌కార్డులు త్వరలోనే పంపిణీ చేస్తామని ఉత్తమ్ ప్రజాప్రతినిధులకు భరోసా ఇచ్చారు. రేషన్‌కార్డులు కొత్తగా ఇస్తే సన్నబియ్యం లబ్ధిదారుల సంఖ్య 2.81 కోట్ల నుంచి 3.10 కోట్లకు పెరుగుతుందని అంచనా వేస్తున్నామని, ఆ మేరకు పంపిణీకి సన్నద్ధంగా ఉన్నామని చెప్పారు. బీఆర్ఎస్ హయాంలో కట్టిన కాళేశ్వరం కూలిపోయి.. మేడిగడ్డ పనిచేయకపోయినా ఖరీఫ్, రబీ సీజన్‌లలో కలిపి 123.27 లక్షల ఎకరాల్లో 281 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి అయ్యిందని మంత్రి ఉత్తమ్ చెప్పారు. ఖరీఫ్‌లో 66.78 లక్షల ఎకరాల్లో 153.5 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తే, రబీలో 56.49 లక్షల ఎకరాల్లో 127.5 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నామన్నారు. రబీ సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు 8,209 కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. సన్నబియ్యానికి రూ.500 బోనస్ కింద 24 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసి 1,199 కోట్లు రైతులకు చెల్లించామని చెప్పారు.

# టార్గెట్ చైనా ఎందుకంటే..!

(మొదటి పేజీ తరువాయి)

విస్తృతస్థాయి సమావేశాలు జరిగాయి. ప్రపంచవ్యాప్తంగా అత్యధిక వస్తూత్పత్తుల వినిమయ అవకాశం ఉన్న దేశాలతో చైనా వాణిజ్య సంబంధాలను బలపర్చుకుంది. అంతర్జాతీయ పారిశ్రామికవేత్తలు, కంపెనీలు, దేశాల ప్రభుత్వాలతో చైనా కమ్యూనిస్ట్ ప్రభుత్వం చర్చలు జరిపింది. చవగ్గా సరుకుల సరఫరాపై ఒప్పందాలు కుదిరాయి. విదేశీ సంస్థల ప్రతినిధులు, చైనా ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థల ఉన్నతాధికారులు, ప్రముఖ ఆర్థికవేత్తల మధ్య సఖ్యత కుదిరింది. దీంతో చైనా నుంచి అన్ని రకాల ఉత్పత్తుల ఎగుమతి అనూహ్యంగా ఊపందుకుంది. చైనాకు నిరాయుధ సైన్యంగా పేరొందిన కార్మికుల కష్టంతో పురుడుపోసుకున్న లక్షల కోట్ల రూపాయల వస్తువులు ప్రపంచదేశాలకు ఎగుమతి అయ్యాయి. ఆ పరంపర అప్రతిహతంగా కొనసాగి అమెరికాను తోసిరాజని చైనా ప్రపంచ ఎగుమతి కేంద్రంగా మారింది. మారిన ఈ పరిణామాలను ట్రంప్ అస్సలు జీర్ణించుకోలేకపోయారు. తక్కువ ధరకే వస్తువులు లభిస్తుండటంతో ప్రపంచదేశాల కీలక వ్యాపారసంస్థలన్నీ చైనాకే క్యూకట్టాయి. అక్కడ ఉత్పత్తి కేంద్రాలను నెలకొల్పాయి. రోల్స్ రాయిస్, జనరల్ మోటార్స్, ఫోక్స్‌వ్యాగన్ సంస్థల ఉత్పత్తులూ చైనాలో తయారవడం మొదలైంది. దీంతో దశాబ్దాల చరిత్ర కల్గిన అమెరికాలోని కొన్ని కంపెనీల నుంచి ఉత్పత్తి తగ్గింది. దీంతో అమెరికా పరిశ్రమల్లో కార్మికుల జీవితాల్లో వెలుగులు తగ్గిపోయాయి. అమెరికాకు పరిశ్రమల నుంచి రెవెన్యూ పడిపోయింది. అమెరికా పారిశ్రామికరంగానికి పూర్వవైభవం తెస్తానని తొలిసారి ఎన్నికల్లో పోటీచేసినప్పుడే ట్రంప్ ఓటర్లకు మాటిచ్చారు. గెలిచి అధికారం చేపట్టారు. కానీ ఆ నాలుగేళ్లలో అనుకున్న వ్యూహాలను అమలుచేయలేకపోయారు. దీనికి ఇతరత్రా కారణాలున్నాయి. ఇప్పుడు రెండోదఫా అధికారంలోకి రాగానే పాత ప్రణాళికలకు పదునుపెట్టి




# ఎన్ఐఏ అదుపులో రాణా

(మొదటి పేజీ తరువాయి)

ఢిల్లీకి తరలించారు. బుధవారం సాయంత్రం అమెరికాలోని లాస్‌ఏంజెలెస్ నుంచి బయలుదేరిన విమానం గురువారం సాయంత్రం 6.30 గంటలకు ఢిల్లీ పాలం ఎయిర్‌పోర్టులో ల్యాండయ్యింది. విమానం నుంచి బయటకు రాగానే రాణాను ఎన్ఏఐ బృందం అధికారికంగా అరెస్టు చేసింది. అనంతరం కట్టుదిట్టమైన భద్రత మధ్య ఢిల్లీలోని పటియాలా హౌస్ కోర్టుకు తరలించారు. ప్రత్యేక ఎన్ఐఏ కోర్టు న్యాయమూర్తి చందర్‌జిత్ సింగ్ ఎదుట హాజరుపర్చారు. ఎన్ఐఏ తరపున సీనియర్ అడ్వొకేట్లు నరేందర్ మాన్, దయాన్ కృష్ణన్, రాణా తరపున ఢిల్లీ లీగల్ సర్వీసెస్ అథారిటీ అడ్వొకేట్ పీయూష్ సచ్‌దేవా వాదనలు వినిపించారు. పోలీసులు కోర్టు గదిలోకి ఇతరులను అనుమతించలేదు. మీడియా ప్రతినిధులను సైతం బయటకు పంపించారు. ముంబై దాడుల కేసులో విచారణ నిమిత్తం రాణాను 20 రోజులపాటు ఎన్ఐఏ కస్టడీకి అప్పగించాలని దయాన్ కృష్ణన్ కోరగా, న్యాయమూర్తి తన ఉత్తర్వును రిజర్వ్ చేశారు. అర్ధరాత్రి వరకూ కోర్టులో వాదనలు కొనసాగాయి. ఉగ్రవాద దాడుల్లో రాణా పాత్రకు సంబంధించి కొన్ని సాక్ష్యాధారాలను కోర్టుకు కృష్ణన్ సమర్పించారు.

భారత్‌కు అప్పగించవద్దని, అక్కడ తనకు రక్షణ ఉండదని మొండికేస్తూ అమెరికా కోర్టుల్లో పిటిషన్లు దాఖలు చేస్తూ 15 ఏళ్లు కాలక్షేపం చేసిన తహవ్వుర్ రాణా ఆశలు నెరవేరలేదు. అతడి అప్పగింత ప్రక్రియ సుదీర్ఘంగా కొనసాగించింది. కొన్ని రోజులు క్రితం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌తో సమావేశమైన భారత ప్రధాని నరేంద్ర మోదీ ఈ అంశాన్ని ప్రత్యేకంగా ప్రస్తావించారు. ఆ తర్వాత రాణా అప్పగింత ప్రక్రియ చకచకా పూర్తయ్యింది. 2008 నాటి ఉగ్రవాద దాడుల కేసులో జాతీయ దర్యాప్తు సంస్థ(ఎన్ఐఏ) ప్రత్యేక కోర్టులో రాణాపై ఇక విచారణ ప్రారంభం కానుంది. నేరపూరిత కుట్ర, భారతదేశంపై యుద్ధం ప్రకటించడం, హత్యతోపాటు చట్టవ్యతిరేక కార్యకలాపాల (నిరోధక) చట్టం కింద రాణాపై అభియోగాలు నమోదయ్యాయి. అతడిని అమెరికా నుంచి భారత్‌కు రప్పించడం అతిపెద్ద దౌత్య, న్యాయపరమైన విజయంగా భావిస్తున్నారు. 26/11 దాడుల్లో మృతిచెందినవారికి, బాధితులకు న్యాయం చేకూర్చడంలో రాణా అప్పగింత ఒక కీలకమైన ముందడుగు అని అమెరికా న్యాయ శాఖ గురువారం వెల్లడించింది.

# యంగ్ ఇండియా స్కూల్ నా బ్రాండ్: రేవంత్




హైదరాబాద్ దేశ భవిష్యత్తు తరగతి గదుల్లోనే ఉందని, వాటిని మరింతగా బలోపేతం చేసినప్పుడే విద్యార్థుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉంటుందని సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. యంగ్ ఇండియా అనేది తన బ్రాండ్ అని, విద్య%-%ఉపాధే లక్ష్యంగా ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. మహాత్ముడి స్ఫూర్తితో రాష్ట్రంలో యంగ్ ఇండియా బ్రాండ్‌కు రూపకల్పన చేసినట్లు తెలిపారు. రంగారెడ్డి జిల్లాలోని మంచిరేవులలో పోలీసుల పిల్లల కోసం ఏర్పాటు చేసిన యంగ్ ఇండియా పోలీసు స్కూల్‌ను సీఎం రేవంత్‌రెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దేశ చరిత్రలో ఎంతో మంది ప్రధాన మంత్రులు, ముఖ్యమంత్రులు అయ్యారని, వారిలో కొద్ది మంది తీసుకున్న నిర్ణయాలు మాత్రం చరిత్రను మలుపు తిప్పాయని గుర్తు చేశారు. "రూ.2కే కిలో బియ్యంతో ఎన్టీఆర్ ప్రతి పేదవాడి మనసులో స్థానం సంపాదించుకున్నారు. హైదరాబాద్‌లో ఐటీ అభివృద్ధికి చంద్రబాబు బాటలు వేశారు. రైతు బాంధవుడిగా వైఎస్సార్‌ను ప్రజలు గుండెల్లో పెట్టుకున్నారని ఇవీ ఆ నాయకుల బ్రాండ్స్. ఈ రోజు నేను రూపొందించిన బ్రాండే యంగ్ ఇండియా. యంగ్ ఇండియా సమీకృత గురుకులాలు, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీ, యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ.. ఇలా ఓ బ్రాండ్ క్రియేట్ చేస్తున్నాం" అని చెప్పారు. తెలంగాణలో ఏటా 1.10లక్షల మంది ఇంజనీరింగ్ పట్టాతో బయటకు వస్తున్నారని, వీరికి సరైన ఉద్యోగాలు దొరకని పరిస్థితి ఉందన్నారు. సాంకేతిక నైపుణ్యాలు లేకపోవడం వల్లే వీరు వెనుకబడుతున్నారని గుర్తించి, యంగ్ ఇండియా స్కిల్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేశామని వివరించారు. స్కిల్స్ యూనివర్సిటీలో చేరిన ప్రతి ఒక్కరికీ ఉద్యోగం దొరికేలా కంపెనీలు శిక్షణ ఇస్తున్నాయని చెప్పారు. దీన్ని దేశంలోనే అత్యుత్తమ యూనివర్సిటీగా తీర్చిదిద్దడానికి ప్రయత్నిస్తున్నామని తెలిపారు. కోట్ల మంది జనాభా ఉన్నా.. ఒలింపిక్స్‌లో పతకాల వేటలో భారత్ వెనుకపడిపోతుందని, ఈ పరిస్థితిని అధిగమించేందుకే యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీ, అకాడమీ ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. వచ్చే ఒలింపిక్స్ లక్ష్యంగా క్రీడాకారులను తీర్చిదిద్దడమే స్పోర్ట్స్ యూనివర్సిటీ లక్ష్యమని పేర్కొన్నారు. "రాష్ట్రంలోని 11,500 ప్రైవేటు స్కూళ్లలో 36 లక్షల మంది విద్యార్థులు చదువుతుంటే, 29,500 ప్రభుత్వ స్కూళ్లలో 18.50 లక్షల మంది విద్యార్థులు మాత్రమే చదువుకుంటున్నారు. ఇలా ఎందుకు జరుగుతుందని విద్యా రంగ మేధావులతో చర్చించినపుడు ఒక విషయం అర్థమైంది.

# విద్య, వైద్యం, వ్యవసాయ రంగాలు పూర్తిగా నిర్వీర్యం

అమరావతి: 'ప్రజలకు మంచి చేయడమే ప్రజాస్వామ్యం. మంచి చేసి వారి గుండెల్లో స్థానం సంపాదించుకుని ఒక నాయకుడు పాలన చేయాలి. అలా కాకుండా అధికారం ఉందని దురహంకారంతో ప్రవర్తిస్తే ప్రజలు, దేవుడు కచ్చితంగా మొట్టి కాయ వేస్తారు. చంద్రబాబు వచ్చే ఎన్నికల్లో సింగిల్ డిజిట్ కూడా రాని పరిస్థితుల్లోకి వెళ్తారు' అని వైఎస్సార్ సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి పేర్కొన్నారు. 'ఏపీ, తమిళనాడు ప్రజలు వన్‌సైడ్‌గా ఇచ్చే తీర్పులు చూశాం. ఈ పక్కన ప్రజలు తంతే.. ఆ పక్కన పడతారు. చంద్రబాబు భయపెట్టే ప్రయత్నాలు ఎక్కువ చేస్తాడు. కాబట్టి మనం అప్రమత్తంగా, ఐక్యంగా ఉండాలి' అని వైఎస్సార్‌సీపీ శ్రేణులకు సూచించారు. గురువారం తాడేపల్లిలోని వైఎస్సార్‌సీపీ కేంద్ర కార్యాలయంలో కర్నూలు, నంద్యాల జిల్లాల పార్టీ స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, ముఖ్య నాయకులతో వైఎస్ జగన్ సమావేశమయ్యారు. పార్టీ జడ్పీటీసీలు, ఎంపీపీలు, మేయర్, కార్పొరేటర్లు, మున్సిపల్ ఛైర్మన్లు, వైస్ ఛైర్మన్లు, పార్టీ మండల అధ్యక్షులు, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలు, జిల్లా అధ్యుక్షులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్‌లతో పాటు, పార్టీ ముఖ్య నాయకులు దీనికి హాజరయ్యారు. పార్టీని మరింత బలోపేతం చేయడానికి తీసుకోవాల్సిన చర్యలపై వైఎస్ జగన్ దిశానిర్దేశం చేశారు. సమావేశంలో ఆయన ఏమన్నారంటే.. వైఎస్సార్‌సీపీకి బీజం కర్నూలు జిల్లా నల్ల కాలువలోనే పడింది. ఆ రోజు ఇచ్చిన మాట కోసం ఎందాకైనా వెళ్లిన పరిస్థితుల మధ్య వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఆవిర్భవించింది. ఇవాళ బలమైన పార్టీగా ఎదిగింది. మన పార్టీ సిద్ధాంతం ఏమిటంటే.. విలువలతో కూడిన రాజకీయాలు, విశ్వసనీయత. రాష్ట్ర చరిత్రలో వీటికి అర్థం చెప్పిన పార్టీ వైఎస్సార్ సీపీనే. ఈ రెండు పదాలే పార్టీని నడిపించాయి. ఈ సిద్ధాంతాన్ని గట్టిగా నమ్మి ఒక నాయకుడిగా అడుగులు ముందుకు వేశా. నాలో ఈ గుణాలను చూసి మీరంతా నాకు తోడుగా ఇన్ని సంవత్సరాల పాటు అడుగులో అడుగు వేశారు. రాజకీయాల్లో గెలుపు, ఓటములు సహజం. ఇవాళ్టికి కూడా వైఎస్సార్‌సీపీకి చెందిన ఏ నాయకుడైనా, కార్యకర్త అయినా జిల్లా స్థాయి నుంచి గ్రామస్థాయి వరకు గర్వంగా కాలర్ ఎగరవేసుకుని ప్రజల వద్దకు ఏ ఇంటికైనా వెళ్లగలడు. ప్రతి కుటుంబాన్ని చిరునవ్వుతో పలకరించి ఆశీస్సులు తీసుకునే కెపాసిటీ, పరిస్థితి ఒక్క వైఎస్సార్‌సీపీ నాయకులకు మాత్రమే ఉందని గర్వంగా చెప్పగలం. రాజకీయాలకున్న అర్థాన్ని మార్చి తిరగరాసిన చరిత్ర వైఎస్సార్ సీపీది. మనం రాక మునుపు మేనిఫెస్టో అనేది చెత్తబుట్టలో వేసే డాక్యుమెంటులా ఉండేది. మేనిఫెస్టోను పవిత్ర గ్రంథంలా భావించి హామీలను పక్కాగా అమలు చేసిన పార్టీ వైఎస్సార్‌సీపీ మాత్రమే. మాటకు కట్టుబడి 99 శాతం పైచిలుకు హామీలను నెరవేర్చాం. ఇన్ని చేసినా కూడా మనం ఓటమి చెందాం. కారణం.. కొద్దో గొప్పో చంద్రబాబు మాటలను ప్రజలు నమ్మారు. జగన్ వస్తే ఎంతమంది పిల్లలున్నా రూ.15 వేలే వస్తాయి..! కానీ చంద్రబాబు వస్తే మా ఇంట్లో ముగ్గురు పిల్లలు ఉన్నారు కాబట్టి రూ.45 వేలు వస్తాయని ఆశ పడ్డారు. 45 ఏళ్లు దాటిన ప్రతి మహిళకు జగన్ రూ.18,750 ఇచ్చాడు.. కానీ చంద్రబాబు వస్తే 50 ఏళ్లు నిండిన ప్రతి మహిళకు రూ.48 వేలు ఇస్తానన్నాడు...! ప్రతి ఇంటికీ కరపత్రాలు, బాండ్లు పంచారు. ఇంట్లో పిల్లాడు కనిపిస్తే నీకు రూ.15 వేలు అని, వాళ్ల అమ్మ బయటకు వస్తే నీకు రూ.18 వేలు అని, ఆ పిల్లల అమ్మమ్మలు బయటకు వస్తే మీకు 50 ఏళ్లు కాబట్టి మీకు రూ.48 వేలు అని, ఆ ఇంట్లో నుంచి రైతు బయటకు వస్తే నీకు రూ.26 వేలు అని, చదువుకున్న యువకుడు కనిపిస్తే నీకు రూ.36 వేలు.. అంటూ ప్రతి ఒక్కరినీ మోసం చేశారు. దీని వల్ల పది శాతం ప్రజలు చంద్రబాబును నమ్మారు. జగన్ చేశాడు కాబట్టి, చంద్రబాబు కూడా చేస్తాడని నమ్మారు. జగన్ చేసినవన్నీ నేను కూడా చేస్తా..! అది కాకుండా ఇంకా ఎక్కువే చేస్తానన్న చంద్రబాబు మాటలను నమ్మారు. చంద్రబాబు మారాడేమోనని కొద్దో గొప్పో ప్రజలు నమ్మారు. దాంతో గతంలో మనకు వచ్చిన 50 శాతం ఓట్ షేర్‌లో పది శాతం మంది ప్రజలు చంద్రబాబును నమ్మడంతో అటువైపు చెయ్యి అలా వెళ్లింది. చంద్రబాబు వచ్చి 11 నెలలు గడుస్తోంది. రెండో ఏడాది బడ్జెట్ కూడా పెట్టారు. అదిగో చంద్రబాబు చేస్తారు..! ఇదిగో చేస్తారని పిల్లలు, మహిళలు, రైతులు, యువత ఎదురు చూస్తూ వచ్చారు. అప్పుడు మాట చెప్పా కానీ.. ఇప్పుడు భయం వేస్తోందని చంద్రబాబు అంటున్నారు. ఇక్కడ కూడా నిజాయితీ లేదు.

# నేడు, రేపు వానలు

(మొదటి పేజీ తరువాయి)

రాష్ట్రంలో మరో 2 రోజులపాటు వర్షాల ప్రభావం అక్కడక్కడా ఉంటుందని వాతావరణ కేంద్రం అధికారులు తెలిపారు. అల్పపీడనం కారణంగా.. నేడు, రేపు ఉత్తరాంధ్ర, దక్షిణ కోస్తా, రాయలసీమ జిల్లాల్లో పలుచోట్ల వర్షాలుపడే సూచనలున్నాయని తెలిపారు. గంటకు 40%-%50 కి.మీ. వేగంతో ఈదురు గాలులు వీస్తాయని, కోస్తాంధ్ర మత్స్యకారులు శుక్రవారం వేటకు వెళ్లవద్దని హెచ్చరించారు. ప్రకాశం జిల్లాలో బొప్పాయి తోటలకు తీవ్ర నష్టం గురువారం కురిసిన వర్షాలకు ప్రకాశం జిల్లా కురిచేడు, మర్రిపూడి, గిద్దలూరు, పామూరు, దర్శి, పొదిలి మండలాల్లో ఈదురుగాలులతో భారీ వర్షం కురిసింది. దర్శి మండులం చందలూరు, వెంకటచలంపల్లి, మారెడ్డిపల్లి, బసిరెడ్డిపల్లి, అబ్బాయిపాలెం, మల్లవరం, చిదంబరంపల్లి, గొల్లపల్లి, కుంచేపల్లి పాములపాడు గ్రాముల్లో బొప్పాయి తోటలకు తీవ్రమునష్టం వాటిల్లింది. మిరప, పొగాకు పంటలు దెబ్బతిన్నాయి. తిరుపతి రూరల్, చంద్రగిరి, రామచంద్రాపురం మండలాల్లో భారీ వర్షం కురిసింది.

# ఒప్పందాలు క్షేత్రస్థాయిలో అమలు కావాలి

(మొదటి పేజీ తరువాయి)

వివరాలతో ప్రత్యేక పోర్టల్‌ను ప్రారంభించాలని చంద్రబాబు ఆదేశించారు. ఏ సంస్థ ఎవరెవరికి ఉద్యోగాలు ఇచ్చిందో వ్యక్తిగత వివరాలు కూడా సదరు పోర్టల్‌లో ఉంచాలన్నారు. ఐటీ కంపెనీలకు నామమాత్రపు ధరలకే భూ కేటాయింపులు జరపాలని మంత్రి లోకేశ్ కోరగా.. సీఎం ఆమోదం తెలిపారు. సవరించిన భూమి ధరలతో పాలసీని తీసుకురావాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో 17 పారిశ్రామిక సంస్థలతో ఒప్పందాలను ఖరారు చేశారు. మౌలిక సదుపాయాలు, ఫుడ్ ప్రాసెసింగ్, ఐటీ, ఎనర్జీ తదితర రంగాల్లో రూ.31,167 కోట్ల పెట్టుబడుల ప్రతిపాదనలను ఆమోదించారు. ఆయా కంపెనీల ద్వారా 32,633 మందికి ఉద్యోగాలు లభించనున్నాయి.10 నెలలు.. రూ.4,71,379 కోట్ల పెట్టుబడులు టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక ఇప్పటిదాకా ఐదు ఎస్ఐపీబీ సమావేశాలు జరిగాయి. వీటిలో 57 సంస్థలకు సంబంధించి రూ.4.17.379 కోట్ల పెట్టుబడులకు ఆమోదం తెలిపారు. 4,17,188 మందికి ఉద్యోగాలు దక్కనున్నాయి. గత ప్రభుత్వం ఐదేళ్ల కాలంలో ఐదు ఎస్ఐపీబీ సమావేశాలను నిర్వహించగా.. కూటమి వచ్చిన పది నెలల్లోనే ఐదు జరిపామని చంద్రబాబు వెల్లడించారు. సమావేశంలో రెవెన్యూ మంత్రి అనగాని సత్యప్రసాద్, ఇంధనమంత్రి గొట్టిపాటి రవికుమార్, మౌలిక సదుపాయాల కల్పన మంత్రి బీసీ జనార్దన్‌రెడ్డి . ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి కె.విజయానంద్, పరిశ్రమల శాఖ కార్యదర్శి యువరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# రేపు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహావిష్కరణ

- ముఖ్యఅతిథిగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్
- హాజరుకానున్న మాజీ జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహరి

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధి:** మహాదేవ్ పూర్ మండలంలోని సూరారం బస్టాండు ఆవరణలో ఏర్పాటు చేసిన డా బీఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ చేతుల మీదుగా ఆవిష్కరించనున్నట్లు మాజీ సర్పంచ్ నాగుల లక్ష్మారెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిలుగా మాజీ జెడ్పి చైర్మెన్లు పుట్ట మధూకర్, జక్కు శ్రీహర్షిణీ రాకెష్ లు హాజరుకానున్నారు. ఈ సందర్భంగా మండలంలోని అంబేద్కర్ సంఘ నాయకులు, కుల సంఘాల నాయకులు, అభిమానులు మరియూ ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాలని నాగుల లక్ష్మారెడ్డి కోరారు.





## అంగన్వాడి కేంద్రంలో పోషణ పక్షం కార్యక్రమం

**క్రైమ్ మిర్రర్, కల్వకుర్తి:** కల్వకుర్తి పట్టణంలోని సుభాష్ నగర్ అంగన్వాడి కేంద్రంలో గురువారం పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ అలివేలు మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరు సరైన పోషకాలు కలిగిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. పోషకాహారంతోనే తల్లి బిడ్డల ఆరోగ్యం నిలకడగా ఉంటుందని అన్నారు. తల్లులు తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రానికి పంపించాలని కోరారు. అనంతరం కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ తో పాటు తల్లులు పిల్లలు పాల్గొన్నారు

## మల్కాజిగిరి ఎంపీ ఈటెల రాజేందర్ ను కలిసిన టీఆర్ఆర్ఎస్ రాష్ట్ర కమిటీ



**మేడ్చల్ మల్కాజిగిరి, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్):** మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా జవహర్ నగర్ అంబేద్కర్ నగర్ కాలనీలోని దోభీ ఘాట్ మరమత్తులు, మధ్యంతరంగా నిలిచిపోయిన షెడ్ నిర్మాణ పనులు, రోడ్లు, కాలనీ డెవలప్మెంట్ పనుల విషయమై మల్కాజిగిరి పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేందర్ ని తుంకుంట తన నివాసంలో గురువారం కలిసిన తెలంగాణ రజక రిజర్వేషన్ సమితి రాష్ట్ర అధ్యక్షులు గోపి రజక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోలిపాక లక్ష్మణ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు సాంబరాజు కుమార్,రాష్ట్ర అధికార ప్రతినిధి ముత్యాల నర్సింగరావు, మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా అధ్యక్షులు శాగంటి వెంకటేష్,కాప్ర మండల అధ్యక్షులు పొలాస సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## హిందీ పండిట్ ఉపాధ్యాయుడు టిఆర్ఎస్ మాజీ మండల అధ్యక్షుడు ఆకునూరు యాదగిరి మృతి



**గుండాల క్రైమ్ మిర్రర్:** యాదాద్రి భువనగిరి జిల్లా: గుండాల మండలం మాసాన్ పల్లి గ్రామంలో జన్మించి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా (హింది పండిట్) ఎందరో విద్యార్థిని విద్యార్థులకు మార్గదర్శంగా ఉంటు ఉపాధ్యాయ వృత్తికి వన్నే తెచ్చిన గురువు ఇంచార్జ్ ప్రధాన ఉపాద్యాయులుగా పని చేసిన ఆకునూరి యాదగిరి సార్ మృతి చెందాడు ఉపాద్యాయ వృత్తినే కాదు సుమారు దశబ్దం పాటు గుండాల మండలంలో రాజకీయ రంగంలో టిఆర్ఎస్ పార్టీ తరుపున పదవి విరమణ అనంతరం తెలంగాణ రాష్ట్ర సమితి పార్టీ గుండాల మండల అధ్యక్షుడుగా మండల వ్యాప్తంగా ఉద్యమాన్ని ఉరుతలు ఉగించిన ఉద్యమకారుడు మంచి నాయకుడు నెలకొరిగాడు ఉద్యమ గొంతుక ఇవే మా జోహార్ల ఆకునూరి యాదగిరి సార్ మృతి పట్ల మండలంలోని అన్ని రాజకీయ పార్టీ నాయకులు మాసాన్ పల్లి గ్రామం చేరుకొని అతని అంతిమయాత్రలో పాల్గొని నివాళులర్పించారు.ద

## జిల్లాలో నెల రోజుల పాటు 30, 30(ఎ) పోలీసు యాక్ట్ అమలు

- జిల్లా ఎస్పి శరత్ చంద్ర పవార్.



**క్రైమ్ మిర్రర్, నల్గొండ బ్యూరో :** నల్గొండ జిల్లాలో శాంతి భద్రతలను దృష్టిలో వుంచుకొని నెల రోజుల పాటు జిల్లా వ్యాప్తంగా 30, 30(ఎ) పోలీసు యాక్ట్-1861 అమలులో ఉంటుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా పోలీసు అధికారుల ముందస్తు అనుమతి లేనిది జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, ధర్నాలు, రాస్తారోకోలు, నిరసనలు, ర్యాలీలు, పబ్లిక్ మీటింగ్ లు, సభలు, సమావేశాలు నిర్వహించరాదని, శాంతి భద్రతలకు భంగం కలిగే విధంగా, ప్రజా ధనానికి నష్టం కల్గించే, చట్ట వ్యతిరేక కార్యకలాపాలు చేపట్ట కూడదని ఆయన అందులో పేర్కొన్నారు. జిల్లా ప్రజలు, ప్రజా ప్రతినిధులు, వివిధ సంఘాల నాయకులు ఇట్టి విషయంలో పోలీసు వారికి సహకరించ వలసిందిగా ఆయన ఆ ప్రకటనలో కోరారు. ఎవరైనా ఈ నిషేధ ఉత్తర్వులను, చట్టాన్ని ఉల్లంఘిస్తే అట్టి వ్యక్తులపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎస్పీ ఆ ప్రకటనలో హెచ్చరించారు.

# పౌష్టికాహారంతో సంపూర్ణ ఆరోగ్యం

- ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ అంగన్‌వాడీ టీచర్ల ఆధ్వర్యంలో పోషణ పక్షం కార్యక్రమం
- తల్లి మరియు బిడ్డ ఆరోగ్యం కోసం పోషణ పక్షం
- అంగన్‌వాడీలో పోషణ పక్షం: మహిళలు, పిల్లల ఆరోగ్యానికి ప్రాధాన్యత
- బలమైన సమాజానికి బలమైన ఆరోగ్యం: పోషణ పక్షం సందేశం



**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ):** పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ పద్మజ అన్నారు. గురువారం రాజేంద్రనగర్ సర్కిల్ పరిధిలోని శెర్లింగపల్లి ప్రాజెక్టు, మైలర్ దేవ్ పల్లి సెక్టార్ మార్కండేయ నగర్ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పద్మజ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షంలో భాగంగా శ్రీమంతాలు చిన్నారులకు అన్నప్రాసన చిరుధాన్యాల ప్రాముఖ్యత రక్తహీనత నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని తెలిపారు. అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని మహిళలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని, గర్భిణులు, బాలింతలు మరియు రక్తహీనతతో బాధపడుతున్న వారు వీటిని తీసుకోవడం చాలా మంచిదని ఆమె పేర్కొన్నారు. మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు వీడెం రమేష్ మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రం మా కాలనీలో ఉండడం వలన మా కాలనీలోని మహిళలకు చిన్నారులకు ఆరోగ్య మరియు పోషకాహార అవసరాలకు ఒక ముఖ్యమైన కేంద్రంగా పనిచేస్తుందన్నారు. ఇటువంటి పోషణ పక్షం కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా గర్భిణులు, బాలింతలు మరియు పిల్లలకు సరైన అవగాహన కల్పించడం చాలా అభినందించదగ్గ విషయం. ఆరోగ్యకరమైన సమాజం కోసం ప్రతి ఒక్కరూ పోషకాహారం యొక్క ప్రాముఖ్యతను గుర్తించాలి. ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించిన అంగన్‌వాడీ టీచర్లు మరియు ఇతర సిబ్బందికి మార్కండేయ నగర్ వెల్ఫేర్ అసోసియేషన్ తరపున ప్రత్యేక అభినందనలు తెలియజేస్తున్నాము. అని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రత్న కుమారి, మాధవి, అనిత, లక్ష్మి, సుజాత, స్వప్న, ఏఎన్ఎం ప్రేమదేవి, ఆశా వర్కర్ సరిత, ఆర్పీ నాగమణి, హెల్పర్ శోభతో పాటు గర్భిణీలు, బాలింతలు, కిషోర బాలికలు తదితరులు పాల్గొన్నారు.

# డంపింగ్ యార్డ్‌పై ప్రజాభిప్రాయ స్వీకరణ ఇప్పుడా?

- ప్రభుత్వంపై మండిపడుతున్న గుమ్మడిదల రైతు జేఏసీ నేతలు
- 65వ రోజుకు చేరిన రిలే నిరాహార దీక్ష
- నిరసనలో పరిశ్రమల ఉద్యోగుల సంఘీభావం



**క్రైమ్ మిర్రర్ పటాన్ చెరు ప్రతినిధి -** ప్రజాభిప్రాయాన్ని పూర్తిగా విస్మరించి ముందుగానే డంపింగ్ యార్డ్ నిర్మాణ పనులు ప్రారంభించిన రాష్ట్ర ప్రభుత్వంపై గుమ్మడిదల మండల రైతు జాయింట్ యాక్షన్ కమిటీ (జేఏసీ) నేతలు తీవ్రంగా మండిపడ్డారు. నల్లవల్లి గ్రామపంచాయతీ పరిధిలోని ప్యారా నగర్‌లో ప్రతిపాదించిన 152 ఎకరాల డంపింగ్ యార్డ్‌కు స్థానికుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతోంది. ప్రజల నిరసనగా చేపట్టిన రిలే నిరాహార దీక్షలు గురువారం 65వ రోజుకు చేరాయి. ఈ నిరసన కార్యక్రమంలో గుమ్మడిదల మున్సిపాలిటీ పరిధిలోని బొంతపల్లి శ్యామ్ పిస్టింగ్ పరిశ్రమ ఉద్యోగులు పాల్గొని సంఘీభావం తెలిపారు. “ఇది కేవలం గ్రామస్తుల సమస్య కాదని, సమీప ప్రాంతాల ప్రజల ఆరోగ్యానికి ముప్పుగా మారే నిర్ణయం. ఈ అంశంలో ప్రభుత్వం బాధ్యతతో వ్యవహరించాలి అని వారు పేర్కొన్నారు. ఈ సందర్భంగా జేఏసీ నేతలు మాట్లాడుతూ ప్రజలతో ఎటువంటి సంప్రదింపులు లేకుండా, ఎలాంటి ప్రజాభిప్రాయం స్వీకరించకుండా డంపింగ్ యార్డ్ నిర్మాణాన్ని ప్రారంభించడం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధమని అన్నారు. ఇప్పుడు నిరసనలు ఊపందుకున్న తర్వాత ప్రజాభిప్రాయ స్వీకరణ చేపడతారా అని ప్రశ్నించారు? ఇది సరైన పద్ధతి కాదని రాష్ట్ర ప్రభుత్వంపై తీవ్రంగా మండిపడ్డారు. అలాగే, ఇకనైనా ప్రభుత్వం బుద్ధి తెచ్చుకుని ఈ ప్రాజెక్టును ఆపాలని అన్నారు. ప్రజల స్పష్టమైన వ్యతిరేకతను 15 రోజుల్లో వేల సంఖ్యలో డాక్యుమెంటెడ్‌గా సమర్పిస్తాము. ఉద్యమాన్ని మరింత తీవ్రంగా కొనసాగించడానికి ప్రణాళిక సిద్ధం చేస్తున్నాం,” అని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు జేఏసీ అధ్యక్షులు చిమ్ముల జైపాల్ రెడ్డి, నాయకులు గోవర్ధన్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి కుమార్ గౌడ్, నాయకులు ఆలేటి శ్రీనివాస్ రెడ్డి, అభి శెట్టి రాజశేఖర్, మంద భాస్కర్ రెడ్డి, సూర్యనారాయణ, కరుణాకర్, ఉదయ్ కుమార్, పరిశ్రమ ఉద్యోగులు మండల రైతు జేఏసీ నాయకులు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## దాన్యం కొనుగోలు సెంటర్ ను ప్రారంభించిన చైర్మన్

**గుండాల క్రైమ్ మిర్రర్: యాదాద్రి భువనగిరి జిల్లా:** గుండాల మండల రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లో అమ్మి ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని గుండాల మండల పిఏ సీఎస్ చైర్మన్ లింగాల బిక్షం అన్నారు గురువారం మండలంలోని తుర్కలశాపురం మాసాన్పల్లి బ్రాహ్మణపల్లి సుద్దాల అనంతరం మరిపడిగా గ్రామాలలో పిఏసిఎస్ ద్వారా ధాన్యం కొనుగోలు సెంటర్లను రైతులకు అందుబాటులో అన్ని రకాల ఏర్పాట్లతో ఏర్పాటు చేస్తున్నామని రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు సెంటర్లో పోసి తాలు ఒడిపిల్లి తేమ శాతం లేకుండా చూసుకొని ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధర పొందాలని అన్నారు రైతులు తమ ధాన్యాన్ని సెంటర్లో పోసిన వెంటనే సంబంధిత వారి వద్ద పేరు నమోదు చేసుకోవాలని ధాన్యం నాణ్యత ను బట్టి తూకం వేస్తామని తెలిపారు రైతులు మధ్య దళారులను నమ్మి తక్కువ ధరకు దాన్యం అమ్ముకోకుండా పిఏసిఎస్ కొనుగోలు సెంటర్లో ధాన్యాన్ని అమ్మి రైతులు లబ్ధి పొందాలని అన్నారు ఈ కార్యక్రమంలో అంజయ్య లింగస్వామి సీఈఓ నాగయ్య హనుమంత్ సోములు ప్రదీప్ విద్యాసాగర్ రెడ్డి శ్రీనివాసు రైతు తదితరులు పాల్గొన్నారు

## పౌష్టికాహారంతో నే తల్లి బిడ్డల సంపూర్ణ ఆరోగ్యం

**పోషణ పక్షం కార్యక్రమం లోఐసీడీఎస్ సూపర్‌వైజర్ జోష్న,,,!**

**కొందుర్గు : క్రైమ్ మిర్రర్:-** పౌష్టికాహారం తీసుకోవడం ద్వారా సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ జ్యోష్నా అన్నారు. గురువారం కొందుర్గు మండలం పరిధిలోని మహాదేవ్ పూర్ అంగన్‌వాడీ సెంటర్‌లో పోషణ పక్షం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జ్యోష్నా మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో పోషణ పక్షంలో భాగంగా శ్రీమంతాలు చిన్నారులకు అన్నప్రాసన చిరుధాన్యాల ప్రాముఖ్యత రక్తహీనత నివారణ గురించి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ చిరుధాన్యాలలో అనేక ఆరోగ్య ప్రయోజనాలు ఉన్నాయని, అంగన్‌వాడీ కేంద్రాల్లో అందించే పోషకాహారాన్ని మహిళలు తప్పకుండా తీసుకోవాలని సూచించారు. చిరుధాన్యాలలో పోషకాలు పుష్కలంగా ఉంటాయని, గర్భిణులు, బాలింతలు మరియు రక్తహీనతతో బాధపడుతున్న వారు వీటిని తీసుకోవడం చాలా మంచిదని ఆమె పేర్కొన్నారు. ప్రతి గర్భిణీ మెదటి నెల నుండి చిన్నారులరెండు సంవత్సరాల వరకు మెదడు ఎదుగుదల అధికంగా ఉంటుంది అని కాబట్టి ప్రతి తల్లులు గర్భిణీలు పోషక విలువ గల గుడ్లు,ఆకుకూరలు, పండ్లు, పప్పు దినుసులు లాంటివి బిడ్డలు ఐదు సంవత్సరాలు నిండే వరకు ఆహారంగా తీసుకొని మన పిల్లలను ఆరోగ్యాంగా తయారు చేయవచ్చు అని అన్నారు. ఈ కార్యక్రమం లో అంగన్‌వాడీ సూపర్‌వైజర్ జోష్న అంగని వాడి టీచర్ పార్వతమ్మ, ఆయా సునీత, గర్భిణీలు, బాలింతలు, తదితరులు పాల్గొన్నారు.



# పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచి ప్రజల నడ్డి విరుస్తున్న బిజెపి

**- సామాన్యుడి నెత్తిన బిజెపి పెట్రోల్ గ్యాస్ గుదిబండ**

**- సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి: గోశిక కరుణాకర్**




**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్ న్యూస్:** కేంద్ర ప్రభుత్వం ఎక్సైజ్ సుంకం పేరిట సామాన్యుడి నడ్డి విరుస్తుందని సిపిఎం పార్టీ చౌటుప్పల్ మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మండిపడ్డారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని స్థానిక కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సిపిఎం మున్సిపల్ కార్యదర్శి గోశిక కరుణాకర్ మాట్లాడుతూ... మూడోసారి అధికారంలోకి వచ్చిన బిజెపి మళ్లీ పేద ప్రజలపై భారం మోపేందుకు పెట్రోల్, గ్యాస్ ధరలను పెంచిందని ఆయన ధ్వజమెత్తారు. అదేవిధంగా గృహ వినియోగ సిలిండర్ ధరను పెంచి సామాన్యుడి నడ్డి విడిచిందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఒకేసారి పెట్రోల్, గ్యాస్ ధరలు పెంచడం వల్ల పేద ప్రజలపై పెను భారం పడిందని వాపోయారు. కేంద్ర ప్రభుత్వం తెలంగాణ పట్ల వివక్ష చూపుతోందని, రాష్ట్రానికి రావాల్సిన నిధులను విడుదల చేయకుండా ఇబ్బందులకు గురి చేస్తూ అభివృద్ధికి ఆటంకంగా మారిందని ఆయన ఆరోపించారు. బిజెపి ప్రభుత్వం పెంచిన పెట్రోలు, డీజిల్, వంట గ్యాస్ పై 50 రూపాయలు పెంచుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేశారు. అంతర్జాతీయంగా చమురు ధరలు తగ్గిన దేశంలో పెరుగుతున్న పెట్రోల్, డీజిల్ ధరల వల్ల సామాన్య ప్రజలు గంజి నీళ్లు కాచుకొని బ్రతుకే పరిస్థితులు లేవని అన్నారు. బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన 11 సంవత్సరాలలో వంట గ్యాస్ ధర 130 శాతం, 51 శాతం పెట్రోల్, 74 శాతం డీజిల్ ధర పెరిగిందన్నారు. పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలను ఇష్టానుసారంగా పెంచడం వలన ప్రజలపై మోయలేని భారం పడుతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను పెంచడం వలన పేద మధ్యతరగతి ప్రజల పైన అధిక భారం పడుతుందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ఆలోచించి పెంచిన గ్యాస్, పెట్రోల్, డీజిల్ ధరలను తగ్గించేంతవరకు ఆందోళనలు, పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు ఎండి పాషా, నాయకులు బోయ యాదయ్య, భావండ్లపల్లి స్వామి, శ్రీను, మల్లేశా, పెంటయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుంది




**కోదాడ ఏప్రిల్ 10 ( క్రైమ్ మిర్రర్) :** కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తుందని దానిని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య అన్నారు. గురువారం కోదాడ పట్టణంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ పిలుపుమేరకు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అనే నినాదంతో చేపట్టిన రాజ్యాంగ పరిరక్షణ పాదయాత్ర మంత్రి ఉత్తమ్, ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి ఆదేశాల మేరకు రెండు నియోజకవర్గాల సమన్వయకర్తగా కోదాడ పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య నాయకుల సమావేశంలో ముత్తినేని వీరయ్య జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు తో కలిసి మాట్లాడారు. ప్రధాని మోదీ రాజ్యాంగాన్ని మార్చాలనే కుట్ర చేస్తున్నారని రాజ్యాంగాన్ని మార్చడం అంటే ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీల హక్కులను కాలరాయడమే అన్నారు. దేశ స్వాతంత్ర్యం కోసం త్యాగాలు చేసిన మహనీయుల చరిత్రను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలన్నారు. డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగానికి ముప్పు తెచ్చే విధంగా కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం వ్యవహరిస్తుందన్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాదిన్నర కాలంలోనే ప్రజలకు ఇచ్చిన అనేక వాగ్దానాలను నెరవేర్చిందని ముఖ్యంగా మహిళల సంక్షేమం కొరకు అనేక పథకాలను ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. మిగులు బడ్జెట్ తో ఉన్న రాష్ట్రాన్ని గత పది ఏళ్లలో కేసీఆర్ ప్రభుత్వం ఆర్థిక విధ్వంసం సృష్టించి లక్షల కోట్లు దోచుకున్నారని విమర్శించారు. గ్రామ గ్రామాన కాంగ్రెస్ నాయకులు ప్రజల్లోకి తిరిగి బిజెపి, బీఆర్ఎస్ పార్టీల అరాచకాలను ప్రజలందరికీ వివరించాలన్నారు. అనంతరం రాజ్యాంగ పరిరక్షణ మన అందరి బాధ్యత అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ మున్సిపల్ చైర్మన్ సామినేని ప్రమీల, వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ బషీర్, మండల పార్టీ అధ్యక్షులు వరప్రసాద్ రెడ్డి, గంధం యాదగిరి, షాబుద్దీన్, కోటిరెడ్డి, కాంపాటి శ్రీను, మదర్, వెంకటేశ్వర్లు, శ్రీను, రాజు, బాబా, లక్ష్మీనారాయణ, నిరంజన్, సైదిబాబు, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



## పేదల చెంతకు నాయకులు..సన్న బియ్యంతో సహపంక్తి, సన్మానాలు



**క్రైమ్ మిర్రర్, మిర్యాలగూడ:** నల్గొండ జిల్లా మిర్యాలగూడలో శాసన సభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రజాపాలనలో భాగంగా కొనసాగుతోంది.ఈ సందర్భంగా 42వ వార్డు ఇంచార్జి,యువజన కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు షేక్ అజారుద్దీన్ ఆధ్వర్యంలో, సీతారాంపురంలో నివాసం ఉండే నిరుపేద జయమ్మ ఇంట్లో నల్గొండ జిల్లా ఎంపీటీసీ ఫోరం మాజీ జనరల్ సెక్రటరీ బెజ్జం సాయి, పట్టణ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జాస్తి అమర్ చౌదరి వార్డు ప్రజలతో కలిసి సన్న బియ్యంతో సహపంక్తి భోజనం చేశారు.ఈ సందర్భంగా "ఈరోజు పేదవాడి కంచంలో సన్న బియ్యం %-% పేదవాడి కళ్లలో ఆనందం. స్వయంగా రుచి చూసాం" అంటూ నాయకులు స్పందించారు. ఆతిథ్యం ఇచ్చిన జయమ్మ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన సన్న బియ్యంతో కలిసి భోజనం చేసిన అనంతరం, మహిళలకు శాలువాలు కప్పి, చిరు సన్మానం చేశారు.42వ వార్డు ఇంచార్జి షేక్ అజారుద్దీన్, కాంగ్రెస్ ప్రభుత్వం పేదల పక్షపాతిగా నిలుస్తోంది అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాడుగుల శ్రీను, హాజీ, జహీరబీ, మహబూబి, లక్ష్మమ్మ, పద్మావతి, అరుణ, నాగేందర్, భిక్షం, నాగేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## వేసవి కాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మరిన్ని చలివేంద్రాలు అవసరం. ఈ ఆనందం అడిషనల్ ఎస్పీ రిటైర్డ్.

**ఎల్బీనగర్ ఏప్రిల్ 10 :** వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలు ఎంతగానో ఉపయోగపడతాయని ఈ.ఆనందం సార్ అడిషనల్ ఎస్పీ రిటైర్డ్ గారు, టిపిసిసి ఆర్గనైజింగ్ సెక్రటరి ఎర్రవల్ల రాములు సార్ అన్నారు. మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎల్బీనగర్ రింగ్ రోడ్డు ప్రధాన కూడలిలో ఏర్పాటు చేసిన చలివేంద్రాన్ని గురువారము ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆనందం సార్ మాట్లాడుతూ... వేసవికాలంలో బాటసారులు తాగేందుకు గుక్కెడు నీరు లభించక ఎంతోమంది ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. ఈ వేసవి కాలంలో ప్రతి ఒక్కరూ డబ్బులు పెట్టుకొని మంచినీళ్ళ బాటిళ్లు కొని తాగే స్తోమత అందరికి ఉండదు కాబట్టి వచ్చిపోయే వాహనదారులు, పాదాచారుల దాహార్తిని తీర్చేందుకు మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో చలివేంద్రాన్ని ఎల్ బీ నగర్ రింగ్ రోడ్ లో ఏర్పాటు చేయడం సంతోషకరమని నిర్వాహకులను వారు అభినందించారు. వేసవికాలంలో ప్రజల దాహార్తిని తీర్చేందుకు మరిన్ని చలివేంద్రాలను ఏర్పాటు చేయాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ ఎల్బీనగర్ ప్రధాన కూడలిలో చలివేంద్రం ఏర్పాటు చేయడం ప్రజల దాహార్తిని తీర్చాలని ఆలోచన రావడం హర్షించదగ్గ విషయం అని ఈరోజుల్లో ఎవరి స్వార్థంతో వాళ్లు బతుకు తుంటే ఈ ఎండాకాలంలో పది మందికి మంచినీరు పోయాలని ఆలోచన రావడం అలాగే పది మందికి సేవ చేయాలని సహృదయంతో ఫౌండేషన్ సభ్యులు ముందుకు రావడం చాలా సంతోశించదగ్గ విషయం, వేసవి తాపం తాలలేక పక్షులు, మనుషులు ఎండకు విల విలలాడుతున్నాయి అలాగే దాహంతో ఉన్న బాటసారి తన దప్పిక తీర్చాలని పది మందికి సేవ చేయాలని ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం చాలా సంతోషించదగ్గ విషయం అని ఈ.రాములు గారు అన్నారు, ఈ ప్రధాన కూడలి నాలుగు రోడ్లు ఎల్బీనగర్ టు హయత్ నగర్ మరియు ఎల్బీనగర్ టు ఉప్పల్, ఎల్బీనగర్ టు మహబూబ్నగర్ అలాగే ఎల్బీనగర్ టు కోటి బస్టాండ్ కు వెళ్లే ప్రధాన కూడలి కావడం సంతోషించ విషయం అందులో ఎన్నో వ్యయ ప్రయాసలు కోర్చి ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేసి తమ దాతృత్వాన్ని ఫౌండేషన్ ప్రతినిధులు చాటుకున్నారు ఈ రోజుల్లో ఒక చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం అంత మామూలు విషయం కాదు. ఎన్నో వ్యయ ప్రయాసలకు ఓర్చి ఈ భారాన్ని మోయాల్సి ఉంటుంది, నాలుగు నెలలు ఈ చలివేంద్రాన్ని ఏర్పాటు చేయడం ప్రతినిధులకే దక్కుతుందనీ ఫౌండేషన్ ప్రతినిధులను వచ్చిన పలువురు అతిథులు హర్షించారు. మదర్ థెరిస్సా ఆశ్రయ ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ ..ఈ చలివేంద్రం మా ఒక్కరి కోసం కాకుండా పదిమందికి సేవ చేయాలనే సంకల్పంతో ఈ ఎల్బీనగర్ ప్రధాన కూడలిలో ఏర్పాటు చేయడం జరిగిందని దీని వెనకాల ప్రతి ఒక్కరి కృషి ఉందని ఈ ఫౌండేషన్ ప్రారంభం చేసిన అతిరథ మహారథులకు ఫౌండేషన్ ప్రతినిధులు కృతజ్ఞతలు తెలిపారు



## హోమియోపతి వైద్యాన్ని మరింత విస్తృతం చేయాలి: డాక్టర్ చినుకని శివప్రసాద్

**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్: :** రాష్ట్రంలో హోమియోపతి వైద్యాన్ని మరింత విస్తృతం చేయాలని తెలంగాణ హోమియోపతి డాక్టర్స్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చినుకని శివప్రసాద్ అన్నారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రపంచ హోమియోపతి దినోత్సవం ప్రతి సంవత్సరం ఏప్రిల్ 10న ప్రపంచవ్యాప్తంగా జరుపుకుంటారన్నారు. ఇది హోమియోపతి పితామహుడైన డా. శామ్యూల్ హానిమెన్ జయంతిని పురస్కరించుకుని జరుపుకుంటారని తెలిపారు. ప్రపంచ హోమియోపతి దినోత్సవం యొక్క ఇతివృత్తం అధ్యాయం, అధ్యాపన, అనుసంధానం అంటే విద్యా, సాధన, పరిశోధన అని అన్నారు. హోమియోపతి చికిత్స అత్యున్నత ఆదర్శమని తెలిపారు. ఆరోగ్యాన్ని వేగంగా సున్నితంగా శాశ్వతంగా పునరుద్ధరించడానికి హోమియోపతి అనేది కేవలం వైద్య వ్యవస్థ మాత్రమే కాదు అది ఒక జీవన విధానమని కొనియాడారు. తెలంగాణ రాష్ట్రంలో ఉన్న 4కోట్ల ప్రజలకు చేరువయ్యే దిశగా హోమియోపతి వైద్యులు పనిచేయాలనీ, ఇటువంటి వైద్యం పైన తెలంగాణ ప్రభుత్వం దృష్టిసారించి ప్రతి పిహెచ్సి, సిహెచ్సి సెంటర్ లలో హోమియోపతి విభాగాన్ని ఏర్పాటు చేసి పట్టణ, గ్రామీణ ప్రాంతాల ప్రజలకు అందుబాటులో ఉంచాలని కోరారు.

# నీటి మీద రాతలు...కాంగ్రెస్ హామీలు...



**బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్**



**చౌటుప్పల్, క్రైమ్ మిర్రర్:** కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చినటువంటి ఆరు గ్యారంటీల హామీలను అమలు చేస్తామని చెప్పిన మాటలు నీటి మీద రాతలుగానే మిగిలిపోయాయని బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 11వ వార్డులో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీల అమలు కోసం దరఖాస్తుల స్వీకరణ కార్యక్రమం గురువారం నిర్వహించారు. అనంతరం బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు రమణగోని శంకర్ మాట్లాడుతూ ... రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అనేక హామీలు ఇచ్చి గెలిచిన తర్వాత వాటిని తుంగలో తొక్కిందని, పేద ప్రజలు ప్రభుత్వం ఇస్తానన్నటువంటి 4000 పింఛన్, ప్రతి మహిళకు నెలకు 2500 ఇస్తారనే నమ్మకంతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని గెలిపించారన్నారు. అనంతరం బిజెపి మునుగోడు అసెంబ్లీ కన్వీనర్ దూడల బిక్షం గౌడ్ పాల్గొని మాట్లాడుతూ... రేవంత్ రెడ్డి సర్కార్ హామీల అమలులో ఘోరంగా విఫలం అయిందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చినటువంటి హామీలను అమలు చేసేంతవరకు పోరాటం చేస్తామని అన్నారు. రేవంత్ రెడ్డి సర్కార్ అన్ని రంగాల్లో విఫలమైందని బిజెపి మున్సిపల్ ఫ్లోర్ లీడర్ పోలోజు శ్రీధర్ బాబు అన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి మున్సిపల్ అధ్యక్షురాలు కడారి కల్పన యాదవ్, నాయకులు కంచర్ల గోవర్ధన్ రెడ్డి, గుజ్జుల సురేందర్ రెడ్డి, ముత్యాల భూపాల్ రెడ్డి, కాసుల వెంకటేశం, కట్ట కృష్ణ , వనం ధనంజయ, గోశిక పురుషోత్తం, బడుగు కృష్ణ, తడక సురేఖ, గోశిక నీరజ, గోశిక భావనాఋషి, గోశిక ధనుంజయ, చింతకింది సంపత్, మారగోని గణేష్, పాశం భారత్, పాండాల కిరణ్, రాజపేట ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# గడువు ఇచ్చినందుకు ధన్యవాదాలు

**షాద్ నగర్:** ఎల్ఆర్ఎస్ రాయితీ గడువును పెంచుతూ రాష్ట్ర ప్రభుత్వం ఇటీవలే నిర్ణయం తీసుకుందనీ దీనివల్ల మరికొంత సమయం లబ్దిదారులకు దొరుకుతుందని రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ రియాల్టర్లు ఆశాభావం వ్యక్తం చేశారు. గురువారం షాద్ నగర్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ను రియాల్టర్లు కలుసుకొని ఆయనను శాలువాతో సన్మానించారు. లే అవుట్ క్రమబద్ధీకరణ పథకం (ఎల్ఆర్ఎస్) రుసుములో ప్రభుత్వం ఇచ్చిన రాయితీ గడువు గత నెల 31తో ముగిసిందనీ దీంతో ఏప్రిల్ 30వ తేదీ వరకు గడువును ప్రభుత్వం పొడిగించిందన్నారు. ప్రభుత్వ నిర్ణయంతో మరో నెల రోజుల పాటు 25 శాతం రిబేట్ వర్తించనుందనీ ప్రభుత్వం దురదృష్టం అన్ని వర్గాలను దృష్టిలో పెట్టుకొని గడువు పొడిగించడం లబ్ధి చేకూరడం మంచి విషయమని ఈ సందర్భంగా ఎమ్మెల్యేను ప్రత్యేకంగా కలుసుకొని వారిని సన్మానించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు రవీందర్, రాజు గౌడ్, ఉపాధ్యక్షులు ఎండి కబీర్ అహ్మద్, ప్రధాన కార్యదర్శి మంచిరేవుల అశోక్, మహమ్మద్ అజమాత్, ఖాలేద్ ఖాన్, దాస రమేష్, శ్రీనివాస్ చారి, శ్రీను, దర్శన్, యాదగిరి పాల్గొన్నారు.



# బహుజన బ్రతుకులలో జ్యోతి మహాత్మా పూలే





**సంస్థాన్ నారాయణపూర్, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్):** జ్యోతిరావు పూలే 1827 ఏప్రిల్ 11న మహారాష్ట్రలో గోవిందరావు చిన్నాబాయి దంపతులకు జన్మించాడు వెలుగును సూచిస్తూ అతని తల్లిదండ్రులు అతనికి జ్యోతి అనే పేరు పెట్టారు. ఆ రోజుల్లోనే కుమారునికి చదువు చెప్పించాలనే ఆలోచన తండ్రి గోవిందరావుకి కలిగింది. అయితే బ్రాహ్మణేతరులకు విద్య నేర్పే సంప్రదాయం ఆనాడు లేదు దింతో పూలే తండ్రి తన కుమారుడికి విద్యా నేర్పించడానికి ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొన్నారు. తండ్రి పట్టుదలతో పూలే క్రమంగా మరాఠీ భాష పై పట్టు సాధించారు.పగలు తండ్రికి పనిలో సహాయపడుతు రాత్రిళ్లు గుడ్డి దీపం వెలుగులో చదువుకునేవాడు,క్రమంగా ఆయన ఇంగ్లీష్ భాషపై కూడా పట్టు సంపాదించాడు. నాటి ఆచారాల ప్రకారం ఆయనకు 13 ఏళ్ళకే వివాహం జరిపించారు. వధువు పుణె వద్ద ఉన్న కవాడీ గ్రామానికి చెందిన సావిత్రిబాయి పెళ్లి సమయానికి ఆమె వయస్సు ఎనిమిదేళ్లు. నిమ్న వర్గాల బాలికల కోసం పూలే పాఠశాల స్థాపించినప్పుడు ఆయన ఉపాధ్యాయునిలు దొరక్క ఇబ్బంది పడుతున్నాడని గమనించిన ఆమె తను స్వయంగా ఉపాధ్యాయురాలిగా మారారు. అప్పట్లో మహారాష్ట్ర లో వచ్చిన కరువు కాటకాలల్లో ఆమె చేసిన సేవలు అపూర్వం. రాష్ట్రంలో ప్లేగువ్యాధి ప్రబలిన రోజుల్లో రోగులకు సేవ చేస్తూ ఆ ప్లేగు వ్యాధికే ఆయె బలయ్యారు. జ్యోతిరావ్ పూలే జీవితంలో జరిగిన ఓ ఘటన ఆయన జీవన గమనాన్ని మార్చేసింది ఓ బ్రాహ్మణ స్నేహితుని ఆహ్వానాన్ని మన్నించి వివాహానికి వెళ్లిన పులేకి ఊరేగింపులో బ్రాహ్మణులు తప్ప ఎవరు ఉండకూడదన్న మాటలు సూలల్లా తాకాయి. అది వర్ణవ్యవస్థ పై ఆయన తిరుగుబాటుకు నాదిగా మారింది. శూద్రులు పడుతున్న బాధలు ఎదుర్కొంటున్న అవమానాల నుంచి వారిని విముక్తి చేయాలని పూలే సంకల్పించారు. తాను బ్రాహ్మణికానికి వ్యతిరేకం కానీ బ్రాహ్మణులకు కాదని ప్రకటించి అగ్రవర్ణాలకు వ్యతిరేకంగా జ్యోతిరావుపూలే పోరాటం చేశారు. విద్యా ద్వారానే నిమ్న వర్గాలకు అణచివేత నుంచి విముక్తి లభిస్తుందన్న దృఢ విశ్వాసంతో ఆయన వారి విద్యా వ్యాప్తి కోసం కృషి చేశారు. విద్యా సంస్థల స్థాపనకు సహృదయులైన విదేశీయుల నుంచి సైతం విరాళాలు సేకరించేవారు. ఆయన సేవలకు విదేశాలలో కూడా ప్రచారం లభించడంతో బ్రిటిష్ ప్రభుత్వం 1852లో పూణే కళాశాల ప్రిన్సిపాల్ చేతుల మీదుగా ఆయనను సన్మానించింది. ఒకానొక సమయంలో అగ్రవర్ణాల వారు ఆయన పేరు ప్రఖ్యాతులు చూసి ఓర్వలేక ఆయనను హత్య చేయించడానికి కూడా ప్రయత్నించారు. అయితే వాటన్నింటి నుంచి ఆయన విజయవంతంగా బయటపడ్డారు. ఆ రోజుల్లోనే ఆయన సతీసహగమనం రూపుమాపడానికి కృషి చేశారు. వితంతు వివాహాలను ప్రోత్సహించారు ఆయనను ఆదర్శంగా తీసుకొని తరువాత కాలంలో ఆంధ్ర రాష్ట్రంలో కందుకూరి వీరేశలింగం,ఉన్నవ లక్ష్మీనారాయణ లాంటివారు వితంతు వివాహాలను జరిపించారు. వితంతువుల కోసం పూలే ఒక శరణాలయం కూడా స్థాపించారు. దేశంలోని విద్యారంగ పరిస్థితులను పరిశీలించేందుకు బ్రిటిష్ ప్రభుత్వం 1882లో ఇండియన్ ఎడ్యుకేషన్ కమిషన్ ను నియమించింది.దాని అధ్యక్షుడు హంటర్ పేరిట. హంటర్ కమిషన్ గా పేరుపొందింది. పూలే ఆ కమిషన్ ముందుకు వెళ్లి తన వాదన వినిపించారు. రైతుల నుంచి పన్నులు వసూలు చేస్తున్న ప్రభుత్వం ఆ డబ్బును కేవలం అగ్రవర్ణాల చదువు కోసం మాత్రమే ఖర్చు పెడుతోందని విశ్వవిద్యాలయాలు అగ్రవర్ణాల వారికి మాత్రమే అందుబాటులో ఉన్నాయని ఆరోపించారు. బ్రాహ్మణ పురోహితులు లేకుండా ఆత్మ సాక్షిగా,పెద్దల సాక్షిగా,నిరాడంబరంగా దండలు మార్చుకొని పెళ్లి చేసుకునే పద్ధతిని ఆరోజుల్లోనే ప్రవేశపెట్టిన మానవతావాది జ్యోతిరావ్ పూలే. జ్యోతిరావ్ పూలే రాసిన పుస్తకాలన్నీ సమాజ అభివృద్ధికి దోహదపడ్డాయి. ఆయన రచనల్లో ముఖ్యమైనవి గులాంగిరి అమెరికాలో బానిసత్వాన్ని రద్దు చేసిన లింకన్ తో ఉత్తేజితుడై ఆయన గులాంగిరి ని రచించారు. శాస్త్రాలు,పురాణాల్లో పేర్కొన్న విషయాల గురించి ముఖ్యంగా అవతారాల గురించి జ్యోతిభా దీనిలో తీవ్రంగా చర్చించి బ్రాహ్మణుల మీద తిరుగుబాటు జెండా ఎగురవేశారు. జ్యోతిబాపూలే జీవితం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, మహాత్మా గాంధీ లాంటి అనేక మందికి ఆదర్శంగా నిలిచింది. పూలే గడిపిన సాధారణ జీవితం సత్యనిష్ఠగరిష్టత అహింసాయుత విధానాలు సత్యాగ్రహం మార్గాలు తనను ఎంతో ప్రభావితం చేశాయని గాంధీజీ తన ఆత్మకథలో రాసుకున్నారు. దీన్నిబట్టి పూలే ప్రభావం ఆయనపై ఎంతగా ఉందో తెలుసుకోవచ్చు. విశ్వవిద్యాలయాల్లో కుల రక్కసి విజృంభిస్తున్న నేపథ్యంలో జ్యోతిరావు పూలే బోధనలు, రచనల అవసరం సమాజానికి ఇప్పుడు ఎంతైనా ఉంది.

# కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలన్నింటినీ అమలు చేయాలి

- సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్):** కాంగ్రెస్ ప్రభుత్వము ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని అమలు చేయాలని సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ డిమాండ్ చేశారు. గురువారం భూదాన్ పోచంపల్లి సిపిఎం మండల కార్యాలయంలో మండల కమిటీ సమావేశం మండల కార్యదర్శివర్గ సభ్యులు గూడూరు బుచ్చిరెడ్డి అధ్యక్షతన జరుగగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నర్సింహ పాల్గొని మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అందరికీ సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని చెప్తున్నా ఇంకా రేషన్ కార్డులు లేని వాళ్ళు వేలాది మంది రాష్ట్రవ్యాప్తంగా జిల్లా వ్యాప్తంగా ఉన్నారని మరి వారందరికీ ఎందుకు సన్న బియ్యం అందించడం లేదని ప్రశ్నించారు. ప్రభుత్వ పథకాలు కొందరికి అందడం కొందరికి అందకపోవడం చాలా దారుణమని అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం అర్హత ఉండి రేషన్ కార్డు లేని వారందరికీ రేషన్ కార్డులు ఇవ్వాలని, పెన్షన్లు రాని వారికి కూడా అన్ని రకాల పెన్షన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఇంకా రుణమాఫీ రైతు భరోసా కోసం రైతాంగం ఎదురు చూస్తున్నారని వారందరికీ ఎప్పుడు రుణమాఫీ రైతు భరోసా కింద డబ్బులు అందిస్తారో తెలియజేయాలని అన్నారు. పోచంపల్లి ప్రాంతం మూసీ జల కాలుష్యంతో అనేక రకాలైన జబ్బులు, బాధలు, కష్టాలు ఈ ప్రాంత ప్రజలు, రైతులు, కూలీలు ఎదుర్కొంటున్నారని వెంటనే జలకాలుష్యాన్ని అరికట్టడానికి ఎస్.టి.పి ప్లాంట్లు ఏర్పాటు చేయాలని, ప్రత్యామ్నాయంగా గోదావరి జలాలు అందించాలని సూచించారు. ఈ ప్రాంతంలో ప్రధాన పంట వరి, వరి ధాన్యానికి ప్రభుత్వం బోనస్ ఇస్తానని చెప్పి సన్న రకానికి ఇస్తానని చెప్పడం విరమించుకొని దొడ్డు రకానికి కూడా బోనసివ్వాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం మండల కార్యదర్శి కోట రామచంద్రారెడ్డి, సీనియర్ నాయకులు గూడూరు అంజిరెడ్డి, మండల కార్యదర్శివర్గ సభ్యులు పగిళ్ల లింగారెడ్డి, మంచాల మధు, ప్రసాదం విష్ణు, అందెల జ్యోతి, మండల కమిటీ సభ్యులు నోముల కృష్ణారెడ్డి, పత్తి బిక్షపతి, సామ జంగారెడ్డి, కోట అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# పెంచిన గ్యాస్ ధరలకు నిరసనగా ప్రధాన మంత్రి దిష్టి బొమ్మ దగ్గదం చేసిన కాంగ్రెస్ నాయకులు





**మోత్కూరు క్రైమ్ మిర్రర్:యాదాద్రి భువనగిరి జిల్లా:** కేంద్ర ప్రభుత్వం పెంచిన గ్యాస్ ధరలను నిరసిస్తూ మోత్కూర్ చెరువు కట్ట జగ్గీవన్ రామ్ చౌరస్తాలో ప్రధాన మంత్రి మోడీ దిష్టి బొమ్మను పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు గుండాగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ కార్యక్రమూలో ఏపీఐడిసి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరి రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మి నర్సింహా రెడ్డి, మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాలిపెద్ది మల్లారెడ్డి, పన్నాల శ్రీనివాస్ రెడ్డి, మందుల సురేష్, రాచకొండ బాలరాజు,సుంకిశాల అనిల్, బోల్లేపల్లి వెంకటయ్య, మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ, గుండు శ్రీను, అన్నెపు నర్సింహా, కోమటి జనార్ధన్, పాలోజు శేఖరా చారి, బందెల రవి, కోమటి మచ్చగిరి, లెంకలా వేణు, కారుపోతుల శ్రీను,వనం స్వామి, కూరెళ్ళ నర్సింహా, తదితరులు పాల్గొన్నారు.

# మార్కులు వద్దు... గ్రేడింగ్ ముద్దు

- డిఈఓ కు మెమోరండం అందజేత
- బి స్మార్ట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా.జలందర్ రెడ్డి

**భువనగిరి క్రైమ్ మిర్రర్ : యాదాద్రి భువనగిరి జిల్లా:** పదవ తరగతి ఫలితాలను పాత పద్ధతి, గ్రేడింగ్ విధానంతో విడుదల చేయాలని తెలంగాణ బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డా. పగిడాల జలందర్ రెడ్డి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.గురువారం రోజున రాష్ట్ర కమిటీ పిలుపుమేరకు డిఈఓకు మెమోరెండం ఇచ్చారు.ఈ కార్యక్రమంలో బడ్జెట్ స్కూల్స్ మేనేజ్మెంట్ అసోసియేషన్ ఆఫ్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ పగిడాల జలంధర్ రెడ్డి మాట్లాడుతూ గ్రేడింగ్ పద్ధతిని ఎత్తివేసి మార్కులు ఇవ్వడం వల్ల కార్పొరేట్ స్కూల్స్ కు లబ్ధి చేకూరుతుందని అన్నారు. విద్యార్థులు ఇప్పటివరకు గత సంవత్సరం గ్రేడింగ్ పద్ధతిని అనుసరించి అదేవిదంగా చదవడం జరిగింది,విద్య సంవత్సరం మొదటి నుండి గ్రేడింగ్ పద్ధతిలో చదివిన విద్యార్థులు ఆకస్మాతుగా మార్కుల విధానంగా మార్చడం శోచనీయం, గ్రేడింగ్ పద్ధతిలో 90 పైన మార్కులు వచ్చిన విదర్థులందరికి ఒకే గ్రేడింగ్ ఇవ్వడం వల్ల నిరూత్సహం చెందకుండా ఉంటారు.ఒకే జీపీఏగా చూపించే వారిని ఇప్పుడు మార్కుల రూపంలో వేస్తే విద్యార్థులు మానసిక ఆందోళన చెందుతారు.రాష్ట్ర లో బడ్జెట్ స్కూల్స్ ఎక్కువగా ఉన్నందున మా విజ్ఞప్తిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. ప్రభుత్వం తీసుకువచ్చిన జీవోను వెంటనే రద్దుచేసి పాత పద్ధతిలోని గ్రేడింగ్ రూపంలో ఫలితాలను వెల్లడించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల్లా బీస్మార్ట్ సభ్యులు మిర్యాల దుర్గాప్రసాద్,బట్టి రెడ్డి రవీందర్ రెడ్డి,తోటకూరి యాదయ్య,నోముల బస్వా రెడ్డి,సింగిరెడ్డి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.





# ధాన్యం కొనుగోలు కేంద్రాల ప్రారంభం..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** శివన్నగూడెం రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో, గురువారం ధాన్యపు కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు.. శివన్నగూడెం సహకార సంఘం ఆధ్వర్యంలో ఒకే రోజు కుదాభక్షుల్లి, శివన్నగూడెం గ్రామాలలో చైర్మన్ బాలం నర్సింహ, వైస్ చైర్మన్ రంగినేని యాదగిరిరావు చేతుల మీదుగా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేశారు.. ఈ సందర్బంగా బాలం నర్సింహ మాట్లాడుతా, నాణ్యమైన వడ్లను, ఎండబెట్టుకొని ప్రభుత్వ మద్దతు ధరను పొందాలని, మధ్య దళారులను నమ్మి రైతులు మోసపోవద్దని ఏ సమస్య వచ్చినా అందుబాటులో ఉన్న అధికారుల సూచనలు తీసుకోవాలని సూచించారు.. ఈ కార్యక్రమానికి మాల్ మార్కెట్ చైర్మన్ దొంతం అలివేలుసంజీవరెడ్డి, వైస్ చైర్మన్ నక్కశ్రీను, నాంపల్లి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు వెన్నమనేని రవీందర్ రావు, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ పాల్వాయి అనిల్ రెడ్డి, మాజీ జడ్పీటీసీ మేతరి యాదయ్య, మాల్ మార్కెట్ కమిటీ డైరెక్టర్ జమ్ముల వెంకటేష్, మర్రిగూడ మండలం మాజీ ఎంపీటీసీలు, మాజీ సర్పంచులు, తహసీల్దార్ బక్క శ్రీనివాసులు, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మానిటరింగ్ ఆఫీసర్ శివకుమార్, ఏవో సాహస్, ఏఈఓలు సుజాత, అరుణ, సంఘ పాలకవర్గ సభ్యులు, కార్యదర్శి బండి మధుకర్ రైతులు గ్రామస్తులు పాల్గొన్నారు..

# ఏజెన్సీ గ్రామాల్లో...'కార్డెన్ సర్చ్'

- గుడుంబా నియంత్రణలో ప్రత్యేక చర్యలు : ఎస్సై రమేష్
- ప్రత్యేక బలగాలతో విస్తృత తనిఖీలు



**క్రైమ్ మిర్రర్, భూపాలపల్లి జిల్లా బ్యూరో:** జయశంకర్ జిల్లా పలిమల మండలం ముకునూరు గ్రామంలో గురువారం ఉదయం పలిమల ఎస్సై రమేష్ ఆధ్వర్యంలో కార్డెన్ సర్చ్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భాగంగా అనుమానిత వ్యక్తుల నుండి పూర్తి వివరాలు సేకరించారు. గ్రామానికి నలువైపులా తనిఖీలు చేపట్టి గ్రామంలో ఉన్న వారిని బయటకు వెళ్లకుండా బయటవారిని గ్రామంలోకి రానివ్వకుండా కార్డెన్ సెర్చ్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ గ్రామంలోకి ఎలాంటి అనుమానాస్పద వ్యక్తులు వచ్చిన సంబంధిత పోలీస్ స్టేషన్లో సమాచారం అందించాలని అలాగే మావోయిస్టుల దుశ్చర్యల గురించి వివరిస్తూ ఎట్టి పరిస్థితిలో మావోయిస్టులకు ఆశ్రమం ఇవ్వద్దని చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియు కుటుంబాన్ని అమ్మిన సరఫరా చేసిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మరియూ రోజురోజుకు ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని గ్రామస్తులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సివిల్ మరియు సిఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం వేగవంతం చేయాలి

- హత్నూర తహశీల్దార్ ఫర్హీన్ షేక్

**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 10:** నిరుపేదల కోసం తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇల్లు సకాలంలో నిర్మాణాలు పూర్తి చేసుకొని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని తహసిల్దార్ ఫర్హీన్ షేక్ అన్నారు. గురువారం నాడు మండలంలోని ముచ్చర్ల గ్రామాన్ని ఆమె సందర్శించి ఎల్ వన్ లిస్టులో ఉన్న 95 మంది నిరుపేదలు పనులు ప్రారంభించడం ఎందుకు ఆలస్యం వహిస్తున్నారని అడిగి తెలుసుకున్నారు. జిల్లా గృహ నిర్మాణ సంస్థ అధికారులు సూచించిన అంచనాలతో ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలన్నారు. ప్రభుత్వం మంజూరు చేసే ఇందిరమ్మ ఇళ్లకు దశలవారీగా 5 లక్షల రూపాయల చొప్పున ఒక్కో లబ్ధిదారునికి చెల్లించనున్నట్లు చెప్పారు. బెస్మెట్ లెవెల్ పనులు చేసేందుకు తమకు సరిపడినంత స్తోమత లేదని కొందరు చెప్పగా, మరికొందరు ప్రభుత్వం ఇచ్చే కొలతలు మరీ తక్కువగా ఉన్నాయన్నారు. కనీసం 600ఫీట్లు ఏరియా బాగుంటదని లబ్దిదారులు కోరగా 500ఫీట్ల వరకు నిర్మించుకోవాలని తహశీల్దార్ సూచించారు. సకాలములో ఇందిరమ్మ ఇళ్లు నిర్మించుకోక పోతే మంజూరు క్యాన్సిల్ చేస్తామన్నారు. ఆర్థిక సహాయం కోసం స్వయం సహాయక గ్రూపులో ఉన్న మహిళలు లోన్ తీసుకునే వేసులు బాటు ప్రభుత్వం కల్పిస్తుంది అని అన్నారు. ఆమె వెంట డిప్యూటీ తహశీల్దార్, ఎంపిడిఓ శంకర్, ఎంపీవో యూసూపుద్దీన్, మాజీ ఎంపీటీసీ మీనంపల్లి కిషన్ రావు, పంచాయతి సెక్రటరీ దినేష్, లబ్దిదారులు ఉన్నారు.





# వాహనాలకు ఇకపై హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ తప్పనిసరి

**రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం**



**గండిపేట్(క్రైం మిర్రర్):** వాహనాలకు ఇకపై హై సెక్యూరిటీ నెంబర్ ప్లేట్ తప్పనిసరి అని రంగారెడ్డి జిల్లా ఉప రవాణా శాఖ అధికారి సదానందం అన్నారు. టాక్సీ కట్టని, ఫిట్‌నెస్ లేని చెత్త సేకరణ ఆటోల సీజ్ రంగం సిద్ధం. మైనర్లకు వాహనాలు ఇస్తే తల్లిదండ్రులు బాధ్యులు కావాల్సిందే అన్నారు. టాన్స్‌పోర్టు వాహనాలపై రంగారెడ్డి జిల్లా రవాణా శాఖ ఫోకస్ పెట్టిందన్నారు. ధీర్ఘకాలంగా టాక్స్ కట్టకుండా, ఫిట్‌నెస్ లేకుండా రోడ్లపై తిరుగుతున్న వాటిని గుర్తిస్తున్నామన్నారు. జిల్లా వ్యాప్తంగా స్పెషల్ డ్రైవ్‌లను చేపడుతున్నామన్నారు. గ్రేటర్, శివారు మున్సిపాలిటీలు, కార్పొరేషన్ల పరిధిలో తిరుగుతున్న చెత్త సేకరణ వాహనాలపై ప్రత్యేక దృష్టిసారిస్తున్నామన్నారు. వాహనాలు రిజిస్ట్రేషన్ అయినప్పటి నుంచి ఇప్పటి వరకు టాక్స్ చెల్లించనట్లు ఫిర్యాదు ఉన్న నేపథ్యంతో పాటు కనీసం ఫిట్‌నెస్ లేకుండా, ఇన్సూరెన్స్ కట్టకుండా ప్రతి రోజు వందల వాహనాలు తిరుగుతున్నాయన్నారు. వాటిని సీజ్ చేయడానికి రంగం కూడా సిద్ధం చేసినట్లుత తెలిపారు. వెంటనే టాక్స్‌లు కట్టుకోవాలని, ఫిట్‌నెస్ చేయించుకోవాలని సంబంధిత అధికారులు బాధ్యత తీసుకోవాలని హెచ్చరించారు. 200 శాతం పెనాల్టీ విధించి వాహనాలుసీజ్ చేయనున్నట్లు పేనర్కొన్నారు. 15 సంవత్సరాలు పూర్తి చేసుకున్న వాహన యజమానులు గ్రీన్ టాక్స్ చెల్లించి రీ రిజిస్ట్రేషన్ రుసుము చెల్లించి ఐదు సంవత్సరాలు పొడిగింపు చేసుకోవాలన్నారు. కాలం చెల్లిన వాహనాలపై కూడా నిఘా పెట్టనున్నట్లు వెల్లడించారు. రంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రతి వాహనాలకు హై సెక్యూరిటీ నెంబర్ తప్పనిసరి అని అన్నారు. 18 సంవత్సరాలు నిండిన పిల్లలకు లైసెన్స్ ఇప్పించకుండా ఎట్టి పరిస్థితుల్లోనూ వాహనాలు ఇవ్వకూడదన్నా. ఒక వేళ లైసెన్స్ ఇప్పించినా వాహనాలు ఇచ్చినా తల్లిదండ్రులపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. మోటర్ వాహనాల చట్టం ప్రకారం కేసులు నమోదు చేస్తామన్నారు.



## ఆర్థిక సహాయం అందజేసిన యువ ఎలక్ట్రిషన్ & ప్లంబర్ యూనియన్

**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండలంలోని కొత్తగూడెం గ్రామానికి చెందిన ఎలక్ట్రిషన్ కోడూరు నరసింహ అనారోగ్యంతో బాధపడుతూ ఉండడంతో యువ ఎలక్ట్రిషన్ ప్లంబర్ యూనియన్ విషయాన్ని గమనించి వారి కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సహాయాన్ని అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా యూనియన్ లో ఎవరికీ ఎలాంటి ఇబ్బందులు ఉన్నా యువ ఎలక్ట్రిషన్ అండ్ ప్లంబర్ యూనియన్ తరపున ఎల్లవేళలా సహాయా సహకారాలు ఉంటాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు ఉమర్ ఫరూక్,సురపల్లి జోహార్, దత్తు,అశోక్, తులసీదాసు, రాపర్తి గోపి,బద్దం లింగస్వామి, అచ్చిని రవి, పరుశురాం, శివ, శంకరయ్య, భుపేష్ తదితరులు పాల్గొన్నారు

# పట్టాలు ఇచ్చిన పేదలకి వెంటనే ఇంటి స్థలాలు కేటాయించాలి..

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా**



**సంస్థాన్ నారాయణపుర్, ఏప్రిల్ 10(క్రైమ్ మిర్రర్):** యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపుర్ మండల కేంద్రంలోఎమ్మార్వో ఆఫీస్ ముందు పుట్టపాక గ్రామంలో పట్టాలు ఇచ్చిన వారికి వెంటనే స్థలాలు ఇవ్వాలని ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ ధర్నాలో నాయకులు మాట్లాడుతూ 19 సంవత్సరాల క్రితం గ్రామంలో ఉన్న పేదలను గుర్తించి దాదాపు 60 మందికి పైన 284 సర్వే నెంబర్లు పట్టాలు పంపిణీ చేయడం జరిగింది. నాటి నుంచి నేటి వరకు స్థలాలు ఇవ్వమని లబ్ధిదారులు అధికారులకు ఎన్నిసార్లు విన్నవించుకున్న ఇప్పుడు ఇస్తాం అప్పుడు ఇస్తామని ఇంతవరకు ఇవ్వలేదు అందుకని ఇంటి స్థలాలు లేని నిరుపేదలమైన మేము. ప్రభుత్వం ఇచ్చిన పట్టా సర్టిఫికెట్ల ప్రకారం 284 సర్వే నెంబర్ లోని అద్దు రాళ్లను. నాటు కొని ఇండ్లను నిర్మించుకుందామని అనుకుంటే అట్టి అద్దు రాళ్లను ప్రభుత్వ అధికారులు పోలీసులుచే హద్దు రాళ్లను దౌర్జన్యంగా తొలగించడం జరిగింది. దీనిపై పేదలమైన మేము మనోవేదనకు గురై ఇబ్బంది పడుతున్నాము. అందుకని ప్రభుత్వం పట్టాలి ఇచ్చి స్థలాలు కేటాయించకుండా నిర్లక్ష్యం చేసి 19 సంవత్సరాల నుండి మమ్ములను అనేక ఇబ్బందులకు గురిచేస్తున్నారు. అందుకని ప్రభుత్వాధికారులు స్పందించి న్యాయంగా మాకు ఇచ్చిన పట్టాలకు స్థలాలు కేటాయించాలని డిమాండ్ చేస్తూ మండల తాసిల్దార్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు గుంటోజు శ్రీనివాసచారి, సీనియర్ నాయకులు దోనూరు నర్సింహారెడ్డి, దొంతగోని పేద్దులు,మండల కార్యదర్శి దోడయాదిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు పిట్ట రాములు,మండల కమిటీ సభ్యులు శివశెట్టి లాలయ్య, డివైఎఫ్ఐ జిల్లా నాయకులు దొంతగాని అమరేందర,మాజీ ఉప సర్పంచ్ వర్గాల చంద్రశేఖర,లబ్ధిదారులు కే మల్లేష్,కొత్తరపు సాంబశివరావు,కొత్త సంతోష్,ఈ లక్ష్మి,కె వెంకన్న,డి జ్యోతి,ఎస్ కే బురాని,ఎస్కే సఫియా,కె ఎస్ కె రక్షిత,చెరుకూరి సాయమ్మ, మల్లయ్య, ఎస్కే సాహిగుండె, వెంకటమ్మ,కే సాంబశివరావు, బి లోకేష్,ఎస్ వెంకటేశం,ఎస్.కె తూ రవల్లి,బి నరసింహ, దుర్గం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# మోడీ నాయకత్వంలో వికసిత్ దిశగా భారత్



**బాలాపూర్ (క్రైమ్ మిర్రర్) :** మీర్పేట్ కార్పొరేషన్ భారతీయ జనతా పార్టీ అధ్యక్షులు పసునూరి బిక్షపతి చారి, తులసి ముఖేష్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మీర్పేట్ కార్పోరేషన్ లో క్రియాశీలక సభ్యత్వం, సీనియర్ నాయకులు మరియు మాజీ ప్రజా ప్రతినిధులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి రంగారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు మీర్పేట్ ఇన్చార్జి నందకిషోర్ హాజరై మాట్లాడుతూ ఎన్నికల పరంగా, సంస్థగతంగా భారత రాజకీయాల్లో బిజెపి తీసుకొచ్చిన పరివర్తనం నరేంద్ర మోడీ ప్రధాన మంత్రి నేతృత్వంలో 10 సంవత్సరాలలో వికసిత్ భారత దిశగా ప్రయాణం కార్పొరేషన్ లో ప్రతి బూతులలో కేంద్ర ప్రభుత్వ పథకాల గురించి ప్రతి ఇంటికి చేరేవేయాలని ఇప్పుడున్న కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను చెప్పి ప్రభుత్వంలోకి వచ్చిన అవి అమలు కానీ తీరుపై ప్రజలకు వివరిస్తూ ఎప్పుడు ఎలక్షన్లు వచ్చిన బూత్ స్తాయి నుండి కార్యకర్తలు సిద్ధంగా ఉండాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మీర్పేట్ బిజెపి ఫ్లోర్ లీడర్ కీసర గోవర్ధన్ రెడ్డి, మీర్పేట్ మాజీ అధ్యక్షుడు పెండ్యాల నరసింహ, జిల్లా కౌన్సిల్ సభ్యులు కోడూరు సోమేశ్వర్గ్, ముత్తంగి కరుణానిధి, జిల్లా మహిళా నాయకురాలు లత శ్రీ, మాజీ కార్పొరేటర్లు బీమ్ రాజు, గౌరీ శంకర్, ప్రవీణ్, జిల్లెల్ల ప్రభాకర్ రెడ్డి, కిషోర్, గడ్డం జగన్, యాదగిరి యాదవ్ గారు, ధ్యసాని తిరుపతిరెడ్డి, జిల్లా బీజేవైఎం నాయకులు రాఘవేందర్, నాగరాజు, శ్రీను నాయక్, గోలి శ్రీనివాస్ రెడ్డి ఆవుల సత్తయ్య, విక్కీ సాగర్, సిద్ధల శ్రీనివాస్, శ్యాంసుందర్, కాశీరామ్ యాదవ్ జగన్ ముదిరాజ్ గోపీనాథ్ చారి, సుధాకర్ నేత, భారత్ సింహ, వరుణ్, మల్లికార్జున్, శ్రీనివాస్ నాయక్, రవికుమార్, ప్రదీప్, రవీందర్, ప్రమోద్, గోపాల్ బిజెపి రాష్ట్ర జిల్లా మున్సిపల్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



# పెట్రోల్ బంక్ ల్లో 'నో స్టాక్' పరిస్థితి రావద్దు

**క్రైమ్ మిర్రర్, మహాదేవ్ పూర్ ప్రతినిధిం:** పెట్రోల్ బంక్ ల్లో నో స్టాక్ బోర్డులు పెట్టొద్దని ఇంధన నిల్వలు అయిపోక ముందే తగినంత ఇంధనం నిల్వ చేసుకోవాలని పౌర సరఫరాల శాఖ ఎన్ఫోర్స్ మెంట్ డిప్యూటి తాశీల్దార్ మాచన రఘునందన్ స్పష్టం చేశారు. గురువారం ఆయన ఆయన ఒక ప్రకటనలో మాట్లాడుతూ.. హైదరాబాద్ కు 100,150 కిలో మీటర్ల పరిధి వరకు ఆయా పెట్రోల్ బంకుల డిమాండు అనుసారం చమురు సంస్థలు ఎప్పటికప్పుడు అవసరం మేరకు ఇంధనం సరఫరా చేస్తున్నాయని రఘునందన్ తెలిపారు. ఐతే పెట్రోల్ బంక్ నిర్వాహకుల ఉదాసీనత వల్లనో, నిర్లక్ష్యం వల్ల ఒక్కోసారి పెట్రోల్ బంక్ ల్లో ఇంధనం టైం కి చేరక, అందక నో స్టాక్ బోర్డు పెట్టే పరిస్థితి లేకపోలేదని రఘునందన్ అభిప్రాయపడ్డారు. అందుకే పెట్రోల్ బంకు ల్లో ఎట్టి పరిస్థితుల్లోనూ నో స్టాక్ బోర్డు పెట్టే పరిస్థితి తలెత్తకుండా యాజమాన్యాలు అప్రమత్తంగా ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని రఘునందన్ అన్నారు. పలు ప్రాంతాల్లో వడ్ల కొనుగోలు కేంద్రాలు కూడా ప్రారంభం ఐన నేపథ్యం లో లారీలు, ట్రాక్టర్ల కు తగినంత ఇంధనం అవసరం ఉంటుంది కాబట్టి, పెట్రోల్ బంక్ ల్లో ఇంధన నిల్వలు సిద్ధం గా అందుబాటులో ఉండాల్సిన అవసరం ఉందని రఘునందన్ స్పష్టం చేశారు

# బ్రిటీషోల్లు వేసిన బీజమే కాంగ్రెస్

**బ్రిటిషోల్లను తరిమినట్టు ప్రజలే కాంగ్రెస్ ను తరుముతరు**



**క్రైమ్ మిర్రర్ పెగడపెల్లి:** భారతీయ జనతా పెగడపల్లి మండల అధ్యక్షులు పల్లె మోహన్ రెడ్డి అధ్యక్షతన మండల బిజెపి క్రియాశీల సభ్యుల సమావేశం జరిగింది.ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా నియోజకవర్గ ఇన్చార్జ్ కన్నం అంజయ్య,రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కొమ్ము రాంబాబు జిల్లా అధికార ప్రతినిధి మర్రిపెల్లి సత్యమ్ లు హాజరయ్యారు. ఈ సందర్భంగా క్రియాశీల సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ పెద్దపెల్లి పార్లమెంట్ పరిధిలోని ధర్మపురి నియోజకవర్గంలో భారతీయ జనతా పార్టీకి ప్రజల ఆదరణ పెరిగిందని పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించారని అన్నారు. తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుజరాత్ లో జరిగిన సమావేశంలో మాట్లాడిన వ్యాఖ్యలు రెచ్చగొట్టే విధంగా ఉన్నాయని కానీ ముఖ్యమంత్రి సొంత జిల్లాలో కాంగ్రెస్ ను తరిమికొట్టి ఒక ఎమ్మెల్సీని ఒక ఎంపీ ని గెలిపించిన విషయం రేవంత్ రెడ్డి మర్చిపోయి పగటి కలలు కంటున్నారని అన్నారు. కాంగ్రెస్ అంటేనే బ్రిటిష్ వాళ్ళు నాటిన బీజం అని కాంగ్రెస్ మొట్టమొదటి అధ్యక్షుడు ఎవరో అనేది రేవంత్ రెడ్డికి తెలియక పోవడం దారుణం అన్నారు. ఏఐసీసీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే బిజెపిని గద్ద దించడానికి రెండో స్వాతంత్ర పోరాటం చేస్తామని ప్రకటించడం సిగ్గుచేటు అన్నారు. ప్రధాని మోదీ భారత సంపదను తన మిత్రులకు ధార పోస్తున్నారని ఏదో ఒక రోజు దేశాన్ని అమ్మేస్తారని చేసిన వ్యాఖ్యలు సిగ్గుచేటని అంబానీలు ఆదానీలు పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి కాంగ్రెస్ పార్టీయే కారణం అన్నారు. 2014 కంటే ముందు అంబానీలు ఆదానీలు ఈ దేశంలో లేరా అని ప్రశ్నించారు. స్వాతంత్రం అనంతరం కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే దేశాన్ని మూడు ముక్కలు చేసిందని మళ్లీ అధికారంలోకి వస్తే మరిన్ని ముక్కలు చేస్తుందని అందుకే కాంగ్రెస్ పార్టీని దేశం నుండి తరిమికొట్టాలని పిలుపునిచ్చారు. ఈనెల 14న జరగనున్న అంబేద్కర్ జయంతిని వాడవాడల నిర్వహించి భారత రాజ్యాంగానికి కాంగ్రెస్ పార్టీ చేసిన ద్రోహాన్ని వాడవాడల వినిపించాలని బిజెపి కార్యకర్తలకు పిలుపునిచ్చారు.జై సంవిధాన్ పేరుతో కాంగ్రెస్ పార్టీ డ్రామాలు ఆడుతుందని కాంగ్రెస్ పార్టీ అంబెడ్కర్ కు చేసిన అన్యాయం గురించి వాడవాడలా ప్రచారం చేసి రాజ్యాంగాన్ని రక్షించడం కోసం కంకణ బద్దులై కదలాలని అన్నారు. ఈ సమావేశంలో బిజెపి నాయకులు గంగుల కొమురెల్లి, షేర్ అంజన్న, వరద రాము,కడారి జనార్ధన్,జక్కుల హరీష్,నెల్లి చందు,తడగొండ శ్రీనివాస్, తోడేటి గట్టయ్య, పెద్ది బీరయ్య కోట మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



**(బాలాపూర్ క్రైమ్ మిర్రర్):** బడంగ్ పేట్ నగర పాలక సంస్థ 4వ డివిజన్ లో శేషాద్రినగర్ కాలనీ లో 50 లక్షల వ్యయంతో నిర్మాణం జరుగుతున్న బీటీ రోడ్ పనులను పరిశీలించిన బడంగపేట్ మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ సరస్వతి, అసిస్టెంట్ మునిసిపల్ కమీషనర్ శ్యాంసుందర్, మేనేజర్ నాగేశ్వర్ రావు, మునిసిపల్ ఇంజనీర్ వినీల్ కుమార్ గౌడ్, సానిటరీ ఇన్స్పెక్టర్ యాదగిరి, వర్క్ ఇన్స్పెక్టర్ ఉదయ్ కిరణ.



## పరిశుభ్రతతోనే సంపూర్ణ ఆరోగ్యం

**ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి**

**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** పరిశుభ్రతతో సంపూర్ణ ఆరోగ్యం కలుగుతుందని, పాలిచ్చే తల్లులు పరిశుభ్రతను పాటిస్తూ బిడ్డల ఆరోగ్య సంరక్షణకు దోహదపడాలని ఐసిడిఎస్ సూపర్వైజర్ లక్ష్మీదేవి సూచించారు. గురువారం బలరాం నగర్ అంగన్వాడి కేంద్రంలో తల్లులకు, పిల్లలకు హ్యాండ్ వాష్ గురించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, అంగన్వాడీ టీచర్లు పద్మ, విద్యావతి, భాగ్యమ్మ, సుజాత, అంగన్వాడి ఆయా సుజాత తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రంలో అన్నప్రాసన కార్యక్రమం

**చిట్యాల క్రైమ్ మిర్రర్:** చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషణ ప్రకారం ప్రోగ్రాంలో భాగంగా గర్భిణీ స్త్రీలకు శ్రీమంత ఆరు నెలలు పూర్తి అయినా పిల్లలకు అన్నప్రాసన చేయడం జరిగింది ఏసీ డిపిఓ వెంకటమ్మ మాట్లాడుతూ 1000 డేస్ ప్రాముఖ్యత గురించి చెప్పడం జరిగింది ఈ కార్యక్రమంలో హెల్త్ డిపార్ట్మెంట్ విక్రమ్, నాగమణి, రేణుక, అండాలు ,పద్మ, ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు



క్రైమ్ మిర్రర్
Voice of Anti Corruption
తెలంగాణ జిల్లాలు
శుక్రవారం 11-4-2025


# పోక్సో కేసులో వ్యక్తికి జీవిత ఖైదు.



**భద్రాద్రి కొత్తగూడెం ఏప్రిల్ 10 :** పోక్సో కేసులో నిందితుడికి జీవిత ఖైదును విధిస్తూ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రధాన న్యాయమూర్తి పాటిల్ వసంత్ గురువారం తీర్పును వెల్లడించారు. కేసు వివరాల ప్రకారం ఇల్లందు మండలం తంగేళ్లగడ్డకు చెందిన భూక్య నాగేశ్వరరావు అలియాస్ నగేష్ తన బంధువు కుమార్తెలయిన ఆరు సంవత్సరాల బాలికను, నాలుగు సంవత్సరాల బాలిక చెల్లెలు ఇద్దరిని చాక్లెట్ ఇస్తానని చెప్పి 04-07-2024 తేదీన తన ఇంట్లోకి తీసుకొని వెళ్లి అఘాయిత్యానికి పాల్పడగా వారి అరుపులకు నాగేశ్వరరావు పారిపోయినాడు. ఇట్టి విషయమై బాలిక తండ్రి 2024 జూలై 5న ఇల్లందు పోలీసులకి ఫిర్యాదు చేయగా సర్కిల్ ఇన్స్పెక్టర్ బత్తుల సత్యనారాయణ కేసు నమోదు చేయడమైనది. అప్పుడు ఇల్లందు డిఎస్పి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న కొత్తగూడెం డిఎస్పి ఎస్కే.అబ్దుల్ రెహమాన్ విచారణ చేపట్టి తదనంతరం ఇల్లందు డిఎస్పి చంద్రబాను ధర్యాప్తు అనంతరం కోర్టులో ఛార్జిషీట్ దాఖలు చేశారు. ప్రాసెక్యూషన్ తరపున కోర్టులో 15 మంది సాక్షులను విచారించారు. ఇరు పక్షాల వాదనలు విన్న అనంతరము జడ్జి భూక్యా నాగేష్ అలియాస్ నాగేశ్వరరావు పై నేరం రుజువు అయినందున అతనికి జీవిత ఖైదు మరియు వెయ్యి రూపాయల జరిమానా విధిస్తూ తీర్పును వెల్లడించారు. ఇట్టి కేసులో నిందితుడికి శిక్ష పడే విధంగా కృషిచేసిన కొత్తగూడెం డిఎస్పీ రెహమాన్, ఇల్లందు డిఎస్పీ చంద్రభాను, ఇల్లందు సీఐ సత్యనారాయణ మరియు స్పెషల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ వెలగల నాగిరెడ్డి,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ పివిడి లక్ష్మి,భరోసా సెంటర్ కొత్తగూడెం లీగల్ ఆఫీసర్ గద్దాడ శిరీష, కోర్ట్ నోడల్ ఆఫీసర్ ఎస్సై జి.ప్రవీణ్ కుమార్, కోర్టు లైజన్ ఆఫీసర్ ఎస్కే అబ్దుల్ ఘని,కోర్టు డ్యూటీ ఆఫీసర్ తాళ్లూరి శ్రీనివాసరావు లను జిల్లా ఎస్పీ రోహిత్ రాజు అభినందించారు.

# పెంచిన గ్యాస్, డీజల్, పెట్రోల్ ధరలు తగ్గించాలి.

- నారి ఐలయ్య
- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి



**చిట్యాల క్రైమ్ మిర్రర్:** పెంచిన గ్యాస్, డీజల్ పెట్రోల్ ధరలను తగ్గించాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి నారి ఐలయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం నాడు చిట్యాల మండలం తాళ్ల వెల్లంల గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులను పరిశీలించి కూలీలను ఉద్దేశించి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం గ్యాస్ సిలిండర్ పై 50 రూపాయలు, పెట్రోల్, డీజిల్ ఎక్సైజ్ సుంకం 2 రూపాయలను పెంచడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. పేదలపై అధిక ధరల భారాన్ని మోపి కార్పొరేట్ కంపెనీలకు లాభాలు చేకూర్చడమే లక్ష్యంగా మోడీ సర్కార్ పనిచేస్తుందని విమర్శించారు. ఈ ధరల పెరుగుదల వల్ల రాష్ట్రంలోని 91 లక్షల కుటుంబాలపై ఆర్థిక భారం పడుతుందని తెలిపారు. నిత్యవసర సరుకుల ధరల పెరుగుదలను నియంత్రించకపోగా ప్రభుత్వమే గ్యాస్ ధరలను పెంచడం దారుణమని, అంతర్జాతీయంగా క్రూడాయిల్ ధరలు భారీగా తగ్గినట్లు అనేక రిపోర్టులు చెబుతుంటే మన దేశంలో పెట్రోల్, డీజిల్ ధరలు పెంచడం కంపెనీలకు ప్రభుత్వ ఖజానాలు నింపుకోవడం కోసం తప్ప మరొకటి కాదని విమర్శించారు. ధరలు పెరగడం అంటే వ్యవసాయ అనుబంధ ఆహార వస్తువుల ధరలు పెరగడానికి దారితీస్తుందని తెలిపారు గ్రామీణ పేదలు చేసే పనులకు కనీస వేతనాలు పెంచాలని డిమాండ్ వస్తుంటే పట్టించుకోని సర్కారు ధరలను పెంచి వారిని మరింత పేదలుగా మారుస్తున్నారని విమర్శించారు. తక్షణమే పెంచిన ధరలను తగ్గించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం నల్లగొండ జిల్లా ఉపాధ్యక్షులు కత్తుల లింగస్వామి, చిట్యాల మండల సహాయ కార్యదర్శి నకిరేకంటి రాములు, సంఘం నాయకులు ఎల్లయ్య, పద్మ, అంజమ్మ, శారద, సంతోష, నాగలక్ష్మి, కవిత, లిఖిత, రమణ, అరుణ, పూలమ్మ, రాములమ్మ తదితరులు పాల్గొన్నారు. అనంతరం ఉపాధి కూలీల గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా బత్తుల పద్మ, ఉపాధ్యక్షులుగా జనగాం శారద, కార్యదర్శిగా పగడోజు నాగలక్ష్మి, సహాయ కార్యదర్శిగా గోపగోని కవిత 11 మంది సభ్యుల తోటి నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది.

# తెలంగాణకు కేసిఆర్ సారే శ్రీ రామ రక్ష- మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల..

**మర్రిగూడ(క్రైమ్ మిర్రర్):** ప్రజలను నమ్మించి, మోసపూరితమైన హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ, నేడు ప్రజల సంక్షేమాన్ని గాలికి వదిలేశారని, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోటకూరి శంకర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మర్రిగూడ ముఖ్య కార్యకర్తల సమావేశంలో, ముఖ్య అతిథిగా హాజరైన మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు.. గత బిఆర్ఎస్ ప్రభుత్వంలో ప్రజలు సుఖ సంతోషాలతో ఉన్నారని, నేడు కాంగ్రెస్ కాటుకు ప్రజల జీవితాలు అయోమయంలో పడిందని అన్నారు.. రైతుల బాగుకోసం ఎన్నో సంక్షేమ పథకాలు గత బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశ పెట్టిందని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వంలో వాటి జాడ కనపడటం లేదని ఆరోపించారు.. బిఆర్ఎస్ ప్రభుత్వం సాంక్షన్ చేసిన పనులను సైతం నేటికీ ప్రారంభించటం లేదన్నారు.. వచ్చే ఎన్నికల్లో విజయం సాధించేది బిఆర్ఎస్ పార్టీనే అని, తెలంగాణ రాష్ట్రానికి కేసిఆర్ శ్రీరామ రక్షని అన్నారు.. ఈ నెల 27న హన్మకొండలో జరిగే వజ్రోత్సవాలలో భారీ సంఖ్యలో కార్యకర్తలు పాల్గొనాలని ఆయన సూచించారు.. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు పాల్వాయి స్రవంతి, మర్రిగూడ మాజీ ఎంపీపీ మెండు మోహన్ రెడ్డి, మాల్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ దంటు జగన్, పిఎసిఎస్ మర్రిగూడ చైర్మన్ పందుల యాదయ్య, శివన్నగూడ రైతు సేవ సహకార సంఘం చైర్మన్ బాలం నరసింహ, బిఆర్ఎస్ జిల్లా నాయకులు బచ్చు రామకృష్ణ, మునగాల వెంకటేశ్వరరావు, మర్రిగూడ మాజీ సర్పంచ్ నల్ల యాదయ్య,



మునగాల అంతిరెడ్డి, రామిడి వెంకటరమణారెడ్డి, మారగోని వెంకటయ్య, నామపురం మాజీ ఎంపిటిసి ఊరి పక్క నగేష్, జిల్లా నాయకులు చెరుకు లింగం గౌడ్, కొండూరు మాజీ సర్పంచ్ కుంభం మాధవరెడ్డి, మాజీ కోఆప్షన్ మెంబర్ యాకూబ్ తదితరులు పాల్గొన్నారు..

# ఘనంగా సంస్కృతి పాఠశాలలో 15 వ వార్షికోత్సవ ఉత్సవాలు

- విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలి
- జగద్గిరిగుట్ట కార్పొరేటర్ కొలుకుల జగన్, ఇన్స్పెక్టర్ నరసింహులు





**కుత్బుల్లాపూర్, ఏప్రిల్ 10 (క్రైమ్ మిర్రర్) :** జగద్గిరిగుట్ట డివిజన్ పరిధి లోని సంస్కృతి పాఠశాల 15వ వార్షికోత్సవ వేడుక ఉత్సవ లను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కార్పొరేటర్ జగన్, జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ నరసింహులు ముఖ్య అతిథులు హాజరై ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థుల విషయంలో తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా వ్యవహరించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుత కాలంలో పిల్లలు పెడదోరణ తో పోవడం బాధాకరమన్నారు. తల్లిదండ్రులు బాధ్యతాయుతంగా పిల్లలు పెంచాల్సిన అవసరం ఉందన్నారు. రాజీవ్ గృహాల ప్రాంతంలో సంస్కృతి పాఠశాల ఉన్నత విలువలతో విద్యాబుద్ధులను నేర్పిస్తుందని తెలిపారు. ఇలాంటి పాఠశాలలో చదివించడం గొప్ప విషయం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో ట్రస్మ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రామేశ్వర్ రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షులు ఆంజనేయులు, ట్రాపసా గ్రేటర్ కుతుబులాపూర్ నాయకులు వినోద్ జాదవ్, వెంకటేష్, నరసింహులు గౌడ్, దయాకర్, శ్రీశైలం, వైష్ణవి గ్రూప్ ఆఫ్ స్కూల్స్ చైర్మన్ నరసింహులు గౌడ్, సంస్కృతి ఎడ్యుకేషనల్ సొసైటీ అధ్యక్షులు సుధాకర్ గౌడ్, పాఠశాల కరస్పాండెంట్ గద్దమీది బాలరాజు గౌడ్, కరస్పాండెంట్లు ప్రవీణ్, నరేందర్, మధు, శ్యాం, స్థానిక నాయకులు వెంకటేష్, ఎర్ర లక్ష్మయ్య, ఆంజనేయులు, పరుశురాం, ప్రభాకర్, తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# కాఫేడ్ సంస్థ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ

**వాజేడు, ఏప్రిల్ 10, క్రైమ్ మిర్రర్ న్యూస్:** కాఫేడ్ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ ఆదేశాల మేరకు ములుగు జిల్లా వాజేడు మండలంలోని శ్రీరామ్ నగర్ గ్రామంలోగల ఐదుగురు నిరుపేద కుటుంబాలకు ఒక్కొక్కరికి ఒక బ్యాగ్ లో 3వేల రూపాయల విలువగల నిత్యవసర సరుకులను సంస్థ యానిమేటర్ పొడెం స్వరూప గురువారం నిరుపేదలకు పంపిణీ చేశారు.

# రైస్ మిల్లర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కలెక్టర్ సన్మానం



**క్రైమ్ మిర్రర్ కల్వకుర్తి:** కల్వకుర్తి డివిజన్ రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బీచని బాలకృష్ణ ఆధ్వర్యంలో గురువారం నాగర్ కర్నూల్ జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ ను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్ ను శాలువాతో సత్కరించారు. నూతన కమిటీకి కలెక్టర్ శుభాకాంక్షలు తెలిపినట్లు అధ్యక్షుడు బాలకృష్ణ పేర్కొన్నారు.

# ఆత్మహత్య యత్నంకు పాల్పడిన మిర్చి రైతు

- ఫెర్టిలైజర్ వ్యాపారి మిర్చి బస్తాలను తీసుకెళ్లడంతో మనస్థాపానికి గురి

**వాజేడు, ఏప్రిల్ 10, క్రైమ్ మిర్రర్ న్యూస్:** ఫెర్టిలైజర్ వ్యాపారి తన అప్పు తీర్చాలంటు మిర్చి కల్లంలోని మిర్చి బస్తాలను తీసుకెళ్లడంతో మనస్థాపానికి గురైన రైతు బొగట నర్సింగరావు పురుగుల మందు త్రాగి ఆత్మహత్య యత్నంకు పాల్పడిన ఘటన ములుగు జిల్లా వాజేడు మండలంలోని ధర్మవరం గ్రామంలో చోటు చేసుకుంది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం ధర్మవరం గ్రామానికి చెందిన బొగట నరసింగరావు(35) ఫెర్టిలైజర్ వ్యాపారి బొల్లే ప్రశాంత్‌కు అప్పు ఉండడంతో బుధవారం సాయంత్రం సమయంలో అప్పు తీర్చాలని ఫెర్టిలైజర్ వ్యాపారి రైతు నరసింగరావు ను అడిగాడని, ప్రస్తుతం ఇప్పుడు తాను అప్పు తీర్చలేనని రైతు తెలపడంతో రైతు మిర్చి కల్లంలోని మిర్చి బస్తాలను ఫెర్టిలైజర్ వ్యాపారి తీసుకెళ్లడంతో మనస్థాపానికి గురైన రైతు నరసింగరావు గుర్తు తెలియని పురుగుల మందు త్రాగి బుధవారం రాత్రి సమయంలో అత్మహత్య యత్నంకు పాల్పడ్డాడని స్థానికులు తెలిపారు. ఈ విషయం గమనించిన కుటుంబ సభ్యులు, స్థానికులు 108 అంబులెన్స్ ద్వారా నరసింగరావు ను ఏటూరునాగారం సామాజిక ప్రభుత్వ అసుపత్రికి తరలించి వైద్యం అందిస్తున్నారు. ఈ ఘటనకు సంబంధించి పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.

# ఎంజీఐటీతో క్యూఎన్ఎక్స్ అవగాహన ఒప్పందం



**గండిపేట్(క్రైం మిర్రర్):** మహాత్మగాంధీ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెకానలజీలో క్యూఎన్ఎక్స్ ఎవ్రీవేర్ ప్రొగ్రామ్‌తో అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నారు. ఈ కార్యక్రమానికి ఎంజీఐటీ తరపున ప్రిన్సిపల్ ప్రొఫెసర్ జి.చంద్రమోహన్‌రెడ్డి, డాక్టర్ ఎస్.పి.సింగ్, శాంత కె.నూతనపాటి, డాక్టర్ పి.వి.ఎస్.లక్ష్మినారాయణ, ప్రతినిధ్యం వహించారు. ఈ కార్యక్రమంలో పి స్క్వేర్ టెక్నాలజీసీఈవో శ్రీనివాస్‌రాజు, వైస్ ప్రెసిడెంట్ రాజ్‌కుమార్ జైన్‌లు పాల్గొన్నారు. బ్లాక్బెర్రీ రియల్ టైమ్ ఆపరేటింగ్ సిస్టమ్ అయిన క్యూఎన్ఎక్స్ ఆటోమెటివ్, వైద్య పరికరాలు, రోబోటిక్స్, పారిశ్రామ ఆటోమేషన్, వినియోగదారుల ఎలక్ట్రానిక్స్ వంటి వివిధ పరిశ్రమలకు కీకలమైన అప్లికేషన్లను ఇస్తుంది. దాని బలమైన మైక్రోకెర్నల్ ఆర్కిటెక్చర్ అసమానమైన విశ్వసనీయత, భద్రత, పనితీరును నిర్ధారిస్తుంది ఇది ప్రపంచవ్యాప్తంగా అధిక భద్రత, సామర్థ్య ప్రమాణాలు అవసరమయ్యే సిస్టమ్లకు ప్రాధాన్యతనిస్తుందన్నారు. ఇప్పుడు ఇది క్యూఎన్ఎక్స్ ఎవ్రీవేర్ ప్రొగ్రామ్‌ను ప్రారంభించింది. ఇది ఎంబెడెడ్ సిస్టమ్స్ భవిష్యత్తును రూపొందిస్తుందన్నారు. ఈ కార్యక్రమం ప్రముఖ ఇంజనీరింగ్ సంస్థలతో భాగస్వామ్యం కలిగి సాంకేతికతతో అధ్యాపకులు, విద్యార్థులకు శిక్షణ ఇస్తుందన్నారు. విద్యార్థులకు నేటి ఆచరణాత్మక అనువర్తనాలను అర్థం చేసుకోవడానికి మాత్రమే కాకుండా కొత్త అప్లికేషన్ రంగాలను అన్వేషించడానికి సృష్టించడానికి కూడా వీలు కల్పిస్తుందన్నారు. తద్వారా వారిని భవిష్యత్తులోని ఎంబెడెడ్ సాఫ్ట్‌వేర్ డెవలపర్లుగా తీర్చిదిద్దుతుందన్నారు.

# పీఏసీఎస్ ఆద్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు

**నూతనకల్ (క్రైమ్ మిర్రర్) :** ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆద్వర్యంలో నూతనకల్ సోమ్లాతండా చిల్పకుంట్లలో ఏర్పాటు చేసిన దాన్యం కోనుగోలు కేంద్రాలను పీఏసీఎస్ చైర్ పర్సన్ నాగం జయసుధ సుధాకర్ రెడ్డి గురువారం ప్రారంభించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు దాన్యం కోనుగోలు కేంద్రాల ద్వారా మద్దతు ధరలకు అమ్ముకోవాలని కోరారు.రైతులు ధాన్యంలో మట్టి పెళ్ళలు లేకుండా చూసుకోవాలని నిర్దేశించిన తేమ శాతం ఉండేలా చూసుకోవాలని సూచించారు.ఈ కార్యక్రమంలో నూతనకల్ తహసీల్దార్ శ్రీనివాస్ రావు,పీఏసీఎస్ సిఈవో సమ్మెటి వెంకన్న, ఎప్పీవో సీఈవో చంద్రశేఖర్, వజీర్, ఏఈవో భవ్య, నూతనకల్ మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షులు నాగం సుధాకర్ రెడ్డి, జిల్లా కాంగ్రెస్ నాయకులు గుగులోతు కృష్ణా నాయక్, పిఏసీఎస్ డైరెక్టర్ బత్తుల నాగమల్లు,బాణాల సుదర్శన్ రెడ్డి,పంతం వెంకన్న సోషల్ మీడియా కోఆర్డీనేటర్ బొల్క సైదులు యాదవ్ మండల కాంగ్రెస్ నాయకులు బంటు బద్రీ, మహేష్ రెడ్డి, చిత్తలూరి నారాయణ, గుగులోతు రాజు నాయక్ యువజన కాంగ్రెస్ నాయకులు గుగులోతు రమేష్, కార్తిక్, లింగేష్, ఉప్పుల లింగరాజు, మస్కాపురం ప్రవీణ్, ముల్కలపల్లి గణేష్, బొల్క సందీప్పాల్గొన్నారు.





# జల్లు పడితే జారుడే..! జారుడు..!

**చింతల్ చెరు కల్వర్టు నిర్మాణంలో నాసిరకం మొరంతో నరకం**

**కల్వర్టు నిర్మాణంలో నాసిరకం మట్టి వాడిన వైనం**

**చిన్న జడివానకే వాహనదారులు జారిపడి సంఘటనలు అనేకం**



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 10:** సంగారెడ్డి జిల్లా హత్నూర మండల పరిధిలోని చింతల్ చెరు గ్రామ శివారులో నిర్మిస్తున్న వంతెన నిర్మాణం పనులకు కాంట్రాక్టర్లు నాసిరకం మొరం వాడుతున్నారని వాహన దారులు తెలిపారు. గురువారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి ఆ వంతెన మొత్తం ఒక జారుడు బండలగా మారిపోయిందని తెలిపారు. వాహన దారులు ఆ రోడ్డు పై వెళుతూ జారిపడిన సంఘటనలు అనేకం. మనిషి కాలి నడక తొ వెళ్లినా జారిపడుతున్నారంటె ఆ రోడ్డు నిర్మాణం పనులు ఎంత నాసిరకం పనులు చేస్తున్నారో ఇట్టే అర్థం అవుతుంది. దీనికంతటికి కారణం సౌడు మట్టి కలిసిన మొరం ఈ రోడ్డుపైన పోయాడమే అని ప్రయాణికులు అంటున్నారు. ఈ వంతెన పై పోసిన జిగట మట్టి వల్ల వాహనాలు జర్రు..జర్రు.. మంటూ జారీ పోతున్నాయి. నాలుగు చక్రాల వాహనాలు కూడ జారుతున్నాయంటే ఇక ద్విచక్రవాహనాల పరిస్థితి ఎంత ప్రమాదకరమైన పరిస్థితి నెలకొందో ఉహించుకుంటేనే అర్థం అవుతుంది. కొంత మంది బైక్ నడిపే వారు జారిపడి ప్రమాదాల బారిన పడుతున్నారు. బట్టలు కూడ మొత్తం బురద మయం అయిపోయిన పరిస్థితి నెలకొంది. ఈ రోడ్డు కాంట్రాక్టర్లు నాసి రకం మట్టి కొట్టి ప్రయాణికులు ప్రాణాలతో చెలగాటం ఆడుతున్నారని ప్రయాణికులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా సంబందిత అధికారులు స్పందించి వంతెన నిర్మాణాలకు మంచి మొరం మట్టి వాడాలని వాహన దారులు కోరుతున్నారు.

# అత్తాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో గంజాయి విక్రేత అరెస్టు



**గండిపేట్(క్రైం మిర్రర్):** నిషేధిత గంజాయిని విక్రయిస్తున్న ఓ నిందితుడిని అత్తాపూర్ పోలీసులు అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం పహాడీషరీఫ్ ప్రాంతానికి చెందిన షేక్ జకీర్(42) మహారాష్ట్రలోని అమరావతి నుంచి నిషేధిత గంజాయిని కొనుగోలు చేసి నగరం విక్రయిస్తున్నాడు. ఈ నెల 8వ తేదీన మధ్యాహ్నం హసన్‌నగర్‌లో గంజాయిని తీసుకువచ్చి అవసరం ఉన్న వారికి విక్రయిస్తున్నాడన్నారు. పక్కా సమాచారంతో నిందితుడిని పట్టుకోని అతడి వద్ద నుంచి 1012 గ్రాముల గంజాయిని స్వాధీనం చేసుకోని అరెస్టు చే సి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సర్కిల్ కార్యాలయంలో ఉపకమీషనర్ సమీక్షా సమావేశం

**గండిపేట్(క్రైం మిర్రర్):** రాజేంద్రనగర్ సర్కిల్ కార్యాలయంలో గురువారం అధికారులతో ఉపకమీషనర్ రవికుమార్ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఎర్లీ బర్డ్ పిటి కలెక్షన్, మీసేవా ధరఖాస్తుల తొలగింపు, జిఐఎస్ నోటీసుల జారీ, ధృవీకరణపై టీఐలు, బీసీలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారికి పలు సూచనలు, సలహాలు అందజేశారు.



# భారత రాజ్యాంగాన్ని కాపాడుకుందాం

**తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్**

**కూకట్ పల్లి, ఏప్రిల్ 10 (క్రైమ్ మిర్రర్) :** భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని తెలంగాణ రాష్ట్ర ఎన్ఎస్ యు ఐ నాయకులు గొల్ల జాన్ పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను, మన రాజ్యాంగాన్ని అవమానించే బీజేపీ, దాని అనుబంధ సంస్థల దాడులను తిప్పి కొట్టాలని పలువురు కాంగ్రెస్ నాయకులు పిలుపునిచ్చారు. బిఆర్ అంబేద్కర్ ను "అవమానించేలా" పార్లమెంటులో హోంమంత్రి అమిత్ షా చేసిన వ్యాఖ్యలకు రాజీనామా చేయాలని ఒత్తిడి చేస్తూ కాంగ్రెస్ కేంద్ర పెద్దలు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ అభియాన్ కార్యక్రమానికి పిలుపు ఇచ్చింది. ఏఐసీసీ, టీపిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఇంచార్జి మీనాక్షి నటరాజన్ ఆదేశానుసారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం లోని ఐడిపిఎల్ చౌరస్తా లో గురువారం జై బాపు, జై భీమ్, జై సంవిదాన్ అభినవ్ కార్యక్రమాన్ని ఎన్ ఎస్ యు ఐ విద్యార్థి నయకుడు గొల్లల జాన్ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమానికి బొంగునూరు కిషోర్ రెడ్డి ముఖ్యయ అతిథిగా పాల్గొన్నారు. అనంతరం గొల్ల జాన్ మాట్లాడుతూ గత 11 సంవత్సరాలుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడుస్తూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ ని పార్లమెంట్ సాక్షిగా అవమానించారని, మహాత్మా గాంధీ ఆలోచన విధానాలైన సత్యం అహింస సిద్ధాంతాలను తుంగల్లోకి తప్పుడు హామీలతో గద్దెనెక్కారని, దేశంలో కులాలు, మతాల మధ్య చిచ్చుపెట్టి హింసను ప్రేరేపిస్తున్నారని మహాత్మా గాంధీ ని చంపిన హంతకుడు గాడ్సేను పూజించడంలోనే బిజెపి నాయకులు ఎంతటి హింసవాదులో అర్థమవుతుందని ఆయన అన్నారు. గత 11 సంవత్సరాలుగా బిజెపి పాలనలో దేశం 50 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని 60 సంవత్సరాల కాంగ్రెస్ పాలనలు దేశంలో అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని కాంగ్రెస్ పార్టీ సాధించిన అభివృద్ధిని బిజెపి పార్టీకి కొనసాగించడం చేతకాక దేశంలో ప్రజల మధ్య చిచ్చు పెట్టి అశాంతిని పెంచి ఓట్లు దండుకుంటూ రాజకీయ పబ్బం గడుపుకుంటుందని, బిజెపి నాయకులు ఎన్ని కుట్రలు చేసినా అంబేద్కర్ రాసిన ప్రపంచంలోనే ఎంతో గొప్పదైన భారత రాజ్యాంగం స్పూర్తితో మహాత్ముడు బోధించిన సత్యం అహింస మార్గంలో నడిచి తిరిగి అధికారంలోకి వచ్చి భారతదేశంలో మళ్లీ సంక్షేమ పాలన అందిస్తామని సమ సమాజాన్ని నిర్మిస్తామని ఈ సందర్భంగా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఎన్ఎస్‌యుఐ నాయకులు కె.పృధ్వీ, ఎం.సాయి కిరణ్, అనూప్ ఉనియాల్, కుత్బుల్లాపూర్ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు మౌనీష్ యాదవ్, ఉపాధ్యక్షుడు అరుణ్ కుమార్ గౌడ్, సీనియర్ యువజన కాంగ్రెస్ నాయకులు వెంకటేష్ బిల్లా, శ్రీశైలం యాదవ్, టోనీ తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.




# పూర్వపు వీఆర్వోలకు జిపిఈఓ లలో స్క్రీనింగ్ టెస్ట్ మినహాయించాలి

**-తెలంగాణ రెవెన్యూ అధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా**

**-పూర్వపు వీఆర్వోలకు సర్వీస్ నిబంధనలు కొనసాగించాలి**

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి :** గ్రామ పరిపాలనను బలోపేతం చేయడంలో రైతాంగానికి సత్వర సేవలు అందించడంలో గొప్ప ముందడుగు. రాష్ట్ర వ్యాప్తంగా రద్దైన విఆర్ఓ/విఆర్ ఏ లుగా అపార అనుభవము కలిగిన విఆర్ఓ/విఆర్ఏ లను జిపిఓలుగా నియమించడానికి జిఓ యంయస్ నెం. 41 ద్వారా 10951 జిపిఓలుగా నియమించానికి గ్రామ పాలన ఆఫీసర్స్ పోస్టులను మంజూరి చేసినందుకు అదే విధంగా ఇతర శాఖలకు బదిలీ చేయబడిన విఆర్ఓలను రెవెన్యూ శాఖలోకి తీసుకోవడానికి 129, తేది. 29.03.2025 జారీచేసినందు కు సీఎం రేవంత్ రెడ్డికి రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి కి తెలంగాణ రెవెన్యూ అధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా తరపున కృతజ్ఞతలు తెలిపారు.జి వో 129లోని పేరా నెం.3(1) జిపిఓల విద్యార్హతను ఇంటర్మీడియట్ నిర్ధారించారూ. దీని వలన పదో తరగతి విద్యార్హత కలిగి దాదాపు 24,18,12, సంవత్సరాలు విఆర్ఓ లుగా పనిచేసి అనుభవము కలిగిన వారికి ఎంతో అన్యాయం జరుగుచున్నది.గత సర్వీసు అనుభవం పరిగణలోకి తీసుకుని విఆర్ఓలుగా పనిచేసిన వారిని జిపిఓగా నియమించబడటానికి కనీస విద్యార్హత 10వ తరగతికి కుదించాలి.పూర్వ విఆర్ వో లకు స్రీనింగ్ టెస్టు నిర్వహిస్తామని నిబంధన విదించారు. విఆర్ఓలు ఇప్పటికితీ గ్రామ స్థాయి అధికారిగా పనిచేసి అనుభవము ఉన్న కారణంగా స్క్రీనింగ్ టెస్టు నిర్వహించే నిబంధన మా ఆత్మగౌరవాన్ని దెబ్బతీస్తుంది. ఎలాంటి స్క్రీనింగ్ టెస్టు లేదా పరీక్ష నిర్వహించకుండా రెవెన్యూ శాఖకు తిరిగి రావడానికి ఆసక్తి కలిగి ఉన్న ప్రతీ పూర్వ విఆర్ఓను జిపిఓగా నియమించాలని ప్రభుత్వాన్ని కోరారు.ట్రెసా జిల్లా అధ్యక్షులు సునీల్ రెడ్డి మాట్లాడుతూ "ఇప్పుడు ఇచ్చినటువంటి 129 జిఓ లోపం భూఇష్టంగా ఉన్నది.అనుభవం ఉన్న టెన్త్ ఉన్న విఆర్ఓ లను కూడా తీసుకోవాలి.గతం లో రెవిన్యూ లో వీఆర్వోలుగా చేసినటువంటి సర్వీస్ ని కలిపి ఇవ్వాలి. ఇందుకోసం ట్రెసా కూడా మద్దతుగా ఉండి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళతాం"అని తెలిపారు. టీఎన్జీవో జిల్లా అధ్యక్షులు గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ జి వో 129 ద్వారా పూర్వ వీఆర్వోలకు అన్యాయం జరుగుతుంది. సర్వీస్ అనేది ప్రతి ఉద్యోగి హక్కు ఆ హక్కును కాపాడటం లో టీఎన్జి ఓ సంఘం ముందుంటుంది. ఈ విషయం ను రెవిన్యూ శాఖ మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కార దిశ గా ప్రయత్నం చేస్తాం అని తెలియజేశారు.తెలంగాణ రెవెన్యూ అధికారుల జాయింట్ యాక్షన్ కమిటీ ఖమ్మం జిల్లా చైర్మన్ షేక్ నాగుల్ మీరా మాట్లాడుతూ గత ప్రభుత్వం జీవో 121 ద్వారా అర్థరాత్రి వీఆర్వోలను వివిధ శాఖ లకు కేటాయించి అన్యాయం చేసింది. మళ్ళీ ప్రస్తుత ప్రజా ప్రభుత్వం జీవో 129 ద్వారా గత సర్వీస్ ను జీరో గా ప్రకటించటం బాధాకరం.జీ వో 129 లో సవరణ జరిగే పోరాటం చేస్తాం అని తెలియజేశారు.అదేవిధంగా రీ- డిప్లాయిడ్ వీ ఆర్ ఓ అసోసియేషన్ -తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంగుమూరి బాలకృష్ణ మాట్లాడుతు జీవో 129కు సవరణ చేస్తూ, ఎస్ఎస్సి చదువుకున్న వీఆర్వోలను కూడా జిపిఓలుగా తీసుకోవాలి. గతం లో రెవిన్యూ లో పనిచేసిన సర్వీస్ ను పరిగణలోకి తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమం లో రాష్ట్ర జిల్లా పూర్వ వీఆర్వో నాయకులు మన్నే గురుమూర్తి లవన్ సుధీర్ శీలం వెంకటేశ్వర్లు రామిశెట్టి శేఖర్ శ్రీనివాస్ షేక్ మస్తాన్ సాహెబ్ వీరభద్రం చంద్రశేఖర్ కోటయ్య కేశ్య దయాకర్ రెడ్డి సత్యవతి అనసూర్య వసంత బాయి బుల్లెమ్మా కేతమ్మ తదితరులు పాల్గొన్నారు.




# ప్రజలు చెత్తను వేరు చేసి అందించాలి

**బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర**



**గండిపేట్(క్రైం మిర్రర్):** ప్రజలు చెత్తను వేరు చేసి అందించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని బండ్లగూడ జాగీరు మున్సిపల్ కార్పొరేషన్ కమీషనర్ బి.శరత్‌చంద్ర సూచించారు. తడి, పొడి, హానికర చెత్తను వేరు చేసి అందించాలని ప్రజలకు అవగాహన కల్పించారు. కార్పొరేషన్ పరిధిలోని 18వ డివిజన్‌లోని ఎస్‌వీబీఎస్ నగర్ కాలనీలో ఇంట్లో నుంచి వచ్చే రోజువారి చెత్తను తడి, పొడి, హానికర చెత్తగా వేరు చేసి స్వచ్ఛ ఆటోకి ఇవ్వాలని స్థానికులకు అవగాహన కల్పించారు. బహిరంగ ప్రదేశాల్లో చెత్త పారవేయడం నిషేధించి స్వచ్ఛ బండ్లగూడ జాగీరు కోసం సహకరించాలని తెలిపారు. ఎస్‌వీబీఎస్ నగర్ కాలనీలో డోర్ టూ డోర్ చెత్త సేకరణ ప్రక్రియను పరిశీలించారు. 12వ డివిజన్‌లోని అప్పా జంక్షన్ ప్రధాన రహదారిపై స్వీపింగ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ జి.వెంకట్‌రెడ్డి, శానిటరీ జవాన్లు యాదగిరి, మీర్జా టౌఫిక్, రాము తదితరులు పాల్గొన్నారు.



# డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ బహుముఖ ప్రజ్ఞాశాలి

**అంబేద్కర్ ఆశ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి**

**అంబేద్కర్ విగ్రహాన్ని బహుకరించిన డాక్టర్ కొరిపల్లి పల్లి శ్రీనివాస్**

**ఖమ్మం( క్రైమ్ మిర్రర్ ప్రతినిధి):** డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కె వి వి వి కొరిపల్లి వెంకయ్య - వెంకటమ్మ వేదసంహిత ట్రస్టు ద్వారా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గం కూసుమంచి మండలం జుజ్జుల్ రావు పేట గ్రామానికి అందజేశారు . డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ (కె వి వి వి ట్రస్ట్ చైర్మన్) తల్లిదండ్రులు కూతురు జ్ఞాపకార్థంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని గ్రామస్తులకు ఇచ్చినట్లు తెలిపారు .మహానుభావుల జయంతి సందర్భంగా డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయ సాధన కోసం సేవే మార్గంగా సేవ లక్ష్య వారి ఆశయ సాధన కోసం కృషి చేస్తూ వారి నీ ఆదర్శంగా తీసుకొని ఎందుకు సాగుతాననీ తెలిపారు ప్రతి కుటుంబంలో తల్లిదండ్రులు పిల్లలను చదివించాలని సూచించారు . ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పడిశాల వెంకన్న , దాట్ల సతీష్ , కిన్నెర వెంకన్న , రవి , లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు . ట్రస్టు ద్వారా మా గ్రామానికి విగ్రహాన్ని వితరణ చేసిన డాక్టర్ కొరిపల్లి శ్రీనివాస్ కు







## లే అవుట్ అనుమతులపై మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ తనిఖీ



**క్రైమ్ మిర్రర్,మిర్యాలగూడ:** మిర్యాలగూడ పట్టణంలోని విఘ్నేశ్వర లేఅవుట్‌ను మిర్యాలగూడ మున్సిపల్ స్పెషల్ ఆఫీసర్ మరియు నల్లగొండ జిల్లా అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ గురువారం సాయంత్రం పరిశీలించారు. లేఅవుట్‌కు అనుమతి ఇవ్వడానికి సంబంధించిన నిబంధనలు పాటించారా లేదా అన్న విషయాన్ని ఆయన పరిశీలించారు.ప్రత్యేకంగా 10 శాతం భూమిని మున్సిపాలిటీకి మార్టుగేజ్ చేశారో లేదో తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన వెంట మున్సిపల్ కమిషనర్ ఎం.డి. యూసుఫ్, టౌన్ ప్లానింగ్ ఆఫీసర్ సోమయ్య, టౌన్ ప్లానింగ్ సూపరింటెండెంట్ అంజయ్య తదితర అధికారులు ఉన్నారు.

# చండూర్ దళితులకు న్యాయం చెయ్యండి

**ఆర్డీఓను కలిసి మెమోరాండం ఇచ్చిన ఎమ్మార్పీఎస్ నాయకులు**



**హత్నూర, క్రైమ్ మిర్రర్ ప్రతినిధి ఏప్రిల్ 10:** చిలప్ చెడ్ మండలం చండూర్ గ్రామ దళితులు న్యాయం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు ఆర్డీఓను కలిసి మెమోరాండం ఇచ్చారు. ప్రభుత్వ భూమి సర్వే నంబర్ 2 లో గత ముప్పై సంవత్సరాల క్రితం మాల, మాదిగ, వడ్డెర కుటుంబాలకు ఇంటి పట్టా సర్టిఫికెట్లు అప్పటి ప్రభుత్వం ఇచ్చిందని గుర్తు చేశారు. ఇట్టి స్థలంలో నిర్మిచుకుంటున్న ఇండ్లను ఎమ్మార్వో ఆర్ ఐ లు గత నెలరోజుల క్రితం కూల్చివెసిన విషయం తెలిసిందే. ఇట్టి విషయంలో ఇంటి నిర్మాణాలు కూల్చివేతకు గురైన దళిత బాధితులతో కలిసి ఎమ్మార్పియాస్ మెదక్ మరియు సంగారెడ్డి జిల్లా కమిటీ నాయకులు నర్సాపూర్ ఆర్డీఓ ని కలిసి సమష్యను వివరించి మెమోరాండం ఇవ్వడంజరిగింది. ఆర్డీఓ సానుకూలంగా స్పందించి ఇప్పటికే చండూర్ గ్రామంలోని దళితుల నివాస ఇండ్ల నిర్మాణాలు కూల్చివేసిన విషయం తన దృష్టికి వచ్చిందని తాను రెండు ముడు రోజుల్లో చండూర్ గ్రామనికి వచ్చి సమస్యను పరిశీలించి బాధితులకు తగు న్యాయం జరిగేల చూస్తానని ఆర్డీవో హామీ ఇచ్చి నట్లు ఎమ్మార్పీఎస్ నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పియస్ సంగారెడ్డి జిల్లా అధ్యాక్షులు మైసగాళ్ల బుచ్చేంద్ర మాదిగ, యం యస్ పి జిల్లా కార్యదర్శి గంధగల్ల ప్రసాద్ మాదిగ, చిలప్ చెడ్ మండల ఇంచార్జీ ఆశనోళ్ల దుర్గదాస్ మాదిగ, హత్నూర మండల ఇంచార్జీ నల్లొల్ల మొగులయ్య మాదిగ ,ఇండ్లు కూల్చివేతకు గురైన బాధితులు తదితరులు పాల్గొన్నారు.



## జ్యోతిరావు పూలే జయంతి వేడుకలను విజయవంతం చేయాలి

**మందమర్రి టౌన్ ఏప్రిల్ 10 క్రైమ్ మిర్రర్:** మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి వేడుకలను సింగరేణి బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏప్రిల్ 11వ తేదీన సింగరేణి గ్రీన్ పార్క్ దగ్గర ఘనంగా నిర్వహించడం జరుగుతుందని ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలకు యూనియన్లకు అతీతంగా సింగరేణి ప్రాంతంలో నివసిస్తున్న బీసీ ఎంప్లాయిస్ సోదరులు ప్రతి ఒక్కరు ఈ యొక్క జయంతి వేడుకలకు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఎంప్లాయిస్ అసోసియేషన్ ద్వారా కోరుతున్నామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో సలేంద్ర సత్యనారాయణ, మద్దెల శంకర్, మేడిపల్లి సంపత్, వెంకటేశ్వర్లు, రాజేశ్వరరావు, సివి రమణ, గాండ్ల సంపత్, చక్రపాణి,తదితరులు పాల్గొన్నారు.



## మహాత్మా జ్యోతిరావు పూలే కుల వివక్షపై తిరుగుబాటు, విద్యా వికాసానికి కృషి

**దళితుల హక్కుల కోసం పోరాడిన యోధుడు**

**మహిళా విద్యను వెలిగించిన మహాత్ముడు**

**సత్యశోధక సమాజ స్థాపకుడు జ్యోతిరావు పూలే**

**మహాత్మా పూలే సమానత్వానికి ప్రతీక**

**గండిపేట్ : ( క్రైమ్ మిర్రర్ ) :** విద్యావేత్త మహాత్మా జ్యోతిరావు పూలే (1827–1890) సమాజంలోని బలహీన వర్గాల కోసం చేసిన పోరాటం చిరస్మరణీయం. మహిళలు, దళితుల హక్కుల కోసం ఆయన అవిశ్రాంతంగా కృషి చేశారు. కుల వ్యవస్థతో నిండిన సమాజంలో పుట్టిన జ్యోతిరావు, స్వయం అధ్యయనంతో గొప్ప విద్వాంసుడిగా ఎదిగారు. మహిళలకు విద్య నిరాకరించబడిన రోజుల్లో, 1848లో తన భార్య సావిత్రిబాయి పూలేతో కలిసి బాలికల కోసం మొట్టమొదటి పాఠశాలను ప్రారంభించి విద్యాజ్యోతిని వెలిగించారు. సావిత్రిబాయి స్వయంగా ఉపాధ్యాయురాలిగా పనిచేస్తూ మహిళా విద్యకు ఆదర్శంగా నిలిచారు. అంటరానితనం, కుల వివక్షను తీవ్రంగా వ్యతిరేకించిన జ్యోతిరావు, దళితుల సామాజిక సమానత్వం, విద్య కోసం నిరంతరం పోరాడారు. 1873లో ఆయన స్థాపించిన "సత్యశోధక సమాజం" కుల వ్యవస్థను ఖండిస్తూ, సమానత్వ భావనను సమాజంలో వ్యాప్తి చేసింది. బాల్య వివాహాలను వ్యతిరేకిస్తూ, వితంతు పునర్వివాహాలను ప్రోత్సహించడం ఆయన సంస్కరణలలో ముఖ్యమైనవి. "గులాంగిరి", "శేత్కర్యాచా అసూడ్" వంటి రచనల ద్వారా ఆయన సమాజంలోని మూఢనమ్మకాలను, అన్యాయాలను ఎండగట్టారు. హేతువాదం, మానవత్వం, సమానత్వం వంటి ఆదర్శాలను ఆయన బలంగా సమర్థించారు. మహాత్మా జ్యోతిరావు పూలే చేసిన గొప్ప సేవలకు గుర్తుగా ఆయనను ప్రజలు గౌరవంగా "మహాత్మా" అని పిలుచుకుంటారు. ఆయన ఆశయాలను కొనసాగించడం ద్వారానే ఒక మంచి సమాజాన్ని నిర్మించగలమని పలువురు అభిప్రాయ పడుతున్నారు. ఆయన చూపిన మార్గం నేటికీ స్ఫూర్తిదాయకం.

## కాంగ్రెస్, బిఆర్ఎస్ పార్టీలను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరు

**బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు అంజన్ కుమార్ గౌడ్**



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** కాంగ్రెస్, బిఆర్ఎస్ పాలనలో ప్రజలు పూర్తిగా నష్టపోయారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు టి అంజన్ కుమార్ గౌడ్ అన్నారు. గురువారం గావ్ చలో బస్తీ చలో కార్యక్రమాన్ని మణికొండ మున్సిపాలిటీ 13 14 15 16 వార్డులలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ బిఆర్ఎస్ నాయకులను ప్రజలు నమ్మే పరిస్థితి లేదని అన్నారు కేంద్రంలోని మోడీ ప్రభుత్వం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను రూపొందించి అమలు చేస్తున్నారని అన్నారు. రోజురోజుకు రాష్ట్రంలో బిజెపి బలంగా మారుతుందని రాబోయే ఎన్నికల్లో బిజెపి ఇతర పార్టీలకు గట్టి పోటీని ఇవ్వడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మణికొండ మున్సిపాలిటీ మాజీ వైస్ చైర్మన్ కె. నరేందర్ రెడ్డి, భారతీయ జనతా పార్టీ మున్సిపాలిటీ అధ్యక్షులు బి రవి కాంత్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ మెంబర్ చిలుకూరి బీరప్ప, మాజీ ఎంపిటిసి ఎం రాఘవరెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు ఏ అనిత దేవి, మాజీ కౌన్సిలర్ వందన నాగేష్, ఆప్షన్ నెంబర్ జై లక్ష్మి సిహెచ్ ఇందిరా,పి సత్యనారాయణ, శంకర్ సింగ్, ఎస్సీ మోర్చా అధ్యక్షులు వినోద్, ఏ రాములు, ఆనంద్ రావు, బస్తీ దావకాన సిబ్బంది. యాదమ్మ, దీపిక, రంజిత, సుశీల, భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## తిరుమలాపురం గ్రామంలో పోషక పక్షం కార్యక్రమము నిర్వహించిన ఐసిడియస్ సూపర్ వైజర్ జానకి...!



**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) :** గొల్లపల్లి మండలం తిరమలాపురం గ్రామంలో పోషన పఖ్వాడ రక్తహీనత హ్యాండ్ వాష్ వెయ్యి రోజులు(1000). లో బాగంగా గర్భిణీ స్త్రీలు పాలిచ్చే తల్లులు గర్భిణీలకు బాలమైన పోషక ఆహారం అందించాలని ఆకుకూరలు పల్లి బెల్లం పాలు గుడ్లు అంగన్‌వాడీలో ఈచే ఆరోగ్య లక్ష్మి భోజనం చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్ లలిత. లాల్ బి.అయ రజిత గర్భిణీలు తల్లులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాలలో రక్తహీనత పరిశుభ్రతలపై అవగాహన శిశువులకు ఇన్ఫెక్షన్ మరియు 0 నుండి 6 సంవత్సరాల పిల్లలకి కంటి పరీక్షలు...!

**జగిత్యాల జిల్లా బ్యూరో (క్రైమ్ మిర్రర్) :** ఐ సి డి ఎస్ జగిత్యాల సీడీపీఓ మమతా ఆధ్వర్యంలో రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామం లో ప్రాథమిక పాఠశాల యందు పోషణ్ పక్వాడ్ కార్యక్రమంలో భాగంగా ఈరోజు 0 నుండి 6 సంవత్సరాల లోపు పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహిస్తూ సిడిపిఓ మమత మేడం గారు మాట్లాడుతూ గర్భవతులకు బాలింతలకు పిల్లలకు ఎనీ మియా గూర్చి మాట్లాడుతూ ప్రతి ఒక్క గర్భవతికి నార్మల్ గా12 గ్రాముల రక్తము ఉండాలని తెలిపినారు గర్భం దాల్చిన ప్రతి స్త్రీకి రక్తం తక్కువ ఉన్నచో పుట్టబోయే బిడ్డకు బరువు తక్కువ పుట్టడం రక్తహీనతతో ఉండడం చాలా రకాలైన అనారోగ్యకరంగా ఉంటుంది కాబట్టి కచ్చితంగా ప్రతి గర్భిణీ తక్కువ మోతాదులో ఎక్కువసార్లు ఆహారం తీసుకోవాలని అందులో భాగంగా ఆకు కూరలు ఎక్కువ మోతాదులో పప్పులు, మొలకెత్తిన ధాన్యాలు బెల్లం నువ్వులు పల్లీలు సీజనల్ లో దొరికే ప్రతి ఒక్క పండ్లను ఎక్కువ శాతం మరియు మాంసము తక్కువ మోతాదులో తీసుకోవాలని చేపలు గ్రుడ్డు ఎక్కువ మోతాదులో తినాలని మరియు మన చుట్టూ ఉన్న పరిసరాలు శుభ్రంగా ఉంచుకోవాలని చెత్తను ఎక్కడపడితే అక్కడ వేయకుండా వాటికి డబ్బాలను పెట్టుకొని మూతలు పెట్టి జాగ్రత్తగా ఉండాలని అలాలేనిచో దోమలు ఈగలు వాటి వలన మలేరియా డెంగ్యూ వచ్చే అవకాశాలు ఎక్కువగా ఉంటాయని మరియు ఆహారం తినేముందు చేతులు శుభ్రంగా కడగడం అలవాటు చేసుకోవాలని తెలిపినారు మరియు ఆర్ బి ఎస్ కే ఆరోగ్య బృందం వారి ఆధ్వర్యంలో 120 మంది పిల్లలకి కంటి పరీక్షలు నిర్వహించినారు మరియు ఇందులో కంటి శుక్లాం , ప్టెరీజిమ్ ,, కంటి ఉచ్చర్గం మొదలైన కంటి పరీక్షలు మరియు అవసరమైన పిల్లలను తదుపరి చికిత్సల కోసం ఉన్నత ఆరోగ్య కేంద్రానికి పంపించినారు రెండు సంవత్సరాల లోపు పిల్లలను ప్రతినెల బరువులు పొడవులు చేయించుకుని వారి ఎదుగుదల ఉన్న విధానాన్ని తల్లిదండ్రులు గమనించుకుంటూ అంగన్వాడి టీచర్ ద్వారా గృహ సందర్శనలో సలహాలు సంప్రదింపులు ఇస్తున్నారు ఇందులో భాగంగా గర్భిణీకి సీమంతం ఏడు నెలల పిల్లలకి అన్నప్రాసన నిర్వహించడం జరిగింది ఆర్ బి ఎస్ కే బృందం డాక్టర్ నరేందర్ గారు డాక్టర్ రేవతి ఫార్మాసిటీ గౌతమి సిడిపిఓ మమత సూపర్వైజర్ పద్మావతి ఏఎన్ఎం జలజ అంగన్వాడీ టీచర్లు జమున రమాదేవి నిషిత ఆశాలు లత మమత లావణ్య హాయాలు లక్ష్మీ పల్లవి లక్ష్మి పిల్లలు గర్భిణీలు బాలింతలు తల్లులు కిషోర్ బాలికలు పాల్గొనడం జరిగింది.




## సన్న బియ్యం పేరుతో ప్రజలను మభ్యపెడుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం

**బిజెపి పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి**



**గండిపేట్, (క్రైమ్ మిర్రర్) :** కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రేషన్ బియ్యానికి అదనంగా మరో కిలో బియ్యాన్ని కలిపి కాంగ్రెస్ ప్రభుత్వం అందిస్తూ అంతా తామే చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటని బిజెపి పార్టీ చేవెళ్ల పార్లమెంట్ కన్వీనర్ మల్లారెడ్డి అన్నారు. గురువారం అత్తాపూర్ డివిజన్ రేషన్ షాప్ లో ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న బియ్యంపై అవగాహన కార్యక్రమాన్ని పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలసి వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని గొప్పలు చెప్పుకుంటున్నారని కేంద్రంలోని మోడీ ప్రభుత్వం ఐదు కిలోల బియ్యం ఇస్తుందని దానికి అదనంగా మరో కిలోలు చేర్చి రాష్ట్ర ప్రభుత్వం ఇస్తున్నట్లు వివరించారు. అయితే స్థానికంగా కాంగ్రెస్ పాలకులు తమ నోటికొచ్చినట్టు వాగుతున్నారని మండిపడ్డారు. ప్రజలు అన్నీ గమనిస్తున్నారని బిజెపిని విశ్వసిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు కొమురయ్య, కే సుధాకర్, ఎస్ విజయ్ కుమార్, కిరణ్ చారి, నల్లింగ్ రమేష్, జయనాథరెడ్డి, రాజు పైల్వాన్, రావుల జగన్, అనురాధ, రాము, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.





## ఒకేసారి 500 మందితో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్

దేవరతో సాలిడ్ హిట్ అందుకున్న అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ ప్రస్తుతం వార్ 2 సినిమాతో బిజీగా ఉన్న విషయం తెలిసిందే. వార్ సినిమాకు సీక్వెల్‌గా వస్తున్న ఈ చిత్రంలో హృతికి రోషన్ కథానాయకుడిగా నటిస్తుండగా.. తారక్ కీలక పాత్రలో మెరుస్తున్నాడు. ఆదిత్య చోప్రా ఈ సినిమాను నిర్మిస్తుండగా.. అయన్ ముఖర్జీ దర్శకత్వం వహిస్తున్నాడు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రం వచ్చే ఏడాది ప్రేక్షకుల ముందుకు రానుంది. ఇదిలావుంటే తాజాగా ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ న్యూస్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. ఈ సినిమాలో హృతిక్, ఎన్టీఆర్ మధ్య క్రేజీ డ్యాన్స్ సీక్వెన్స్ ఉండబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. తాజాగా సినిమాలోని పాట కోసమే ఏకంగా 500 మంది డ్యాన్స్?ర్లను రంగంలోకి దింపినట్లు వార్తలు వస్తున్నాయి. 500 మంది డ్యాన్సర్లతో హృతిక్, ఎన్టీఆర్ డ్యాన్స్ చేస్తుంటే థియేటర్‌లు ఏ రేంజ్‌లో ఊగిపోతాయో అని ప్రేక్షకులు ఎదురుచూస్తున్నారు. హృతిక్, ఎన్టీఆర్ మధ్య వచ్చే ఈ డ్యాన్స్‌లో మునుపెన్నడూ చూడని విధంగా ఓ సరికొత్త గీతాన్ని తీర్చిదిద్దుతుంది చిత్రబృందం.



## 15 ఏళ్లలో ప్రేమ, పెళ్లి, విడాకులు

### సమంత సినీజీవితంలో ఎన్నో మలుపులు

టాలీవుడ్ అందాల ముద్దుగుమ్మ సమంత గురించి ప్రత్యేక పరిచయాలు అక్కర్లేదు. స్టార్ హీరోయిన్‌గా ఓ రేంజ్‌లో పాపులారిటీ సంపాదించుకున్న ఈ భామ ఆ తర్వాత నాగ చైతన్యని ప్రేమించి పెళ్లి చేసుకుంది. సంసారం సజావుగా సాగుతున్న సమయంలో ఇద్దరి మధ్య మనస్పర్థలు వచ్చి అతని నుండి విడిపోయింది. ఇక ప్రస్తుతం సింగిల్‌గా ఉంటుంది. ఇక చైతూ నుండి విడిపోయిన తర్వాత సమంతకి మయోసైటిస్ అనే వ్యాధి బయటపడింది. చాలా రోజుల పాటు ఈ వ్యాధితో బాధపడ్డ సమంత సినిమాలకి కూడా బ్రేక్ ఇచ్చింది. అయితే చివరికి ఆ వ్యాధితో ధీటుగా ఎదుర్కొని మళ్లీ సినిమాలతో అలరించేందుకు సిద్ధమవుతుంది. అయితే సమంత సినిమాల్లోకి వచ్చి 15 ఏళ్లు పూర్తయ్యాయి. 2010లో విడుదలైన ఏ మాయ చేసావే సినిమా ద్వారా సమంత ఆరంగేట్రం చేసింది. ఈ మూవీ ఫిబ్రవరి 26,2010న విడుదలై పెద్ద విజయం సాధించింది. ఈ సినిమాలో సమంతతో చైతూ జంటగా నటించాడు. ఈ మూవీ సమయంలోనే వారిద్దరి మధ్య ప్రేమ పుట్టిందని టాక్. అయితే ఏ మాయ చేశావే సినిమా విడుదలై 15 ఏళ్లు కావడంతో, సమంత సినీ జర్నీ కూడా 15 ఏళ్లు పూర్తి అయింది. ఈ సినీ ప్రయాణంలో సమంత.. అల్లు అర్జున్, ఎన్టీఆర్, పవన్ , మహేష్, రామ్ చరణ్ లాంటి స్టార్ హీరోల సరసన నటించి అలరించిఆంది. తమిళంలో కూడా వరుస సినిమాలు చేసింది. చివరిగా సమంత తెలుగులో ఖుషి, తమిళంలో కాతువాక్కుల రెండు కాదల్ సినిమాల్లో నటించింది. ఈ సినిమాల తరువాత సమంత జీవితంలో అనేక సవాళ్లు ఎదురయ్యాయి. విడాకులు, మయోసైటిస్ వ్యాధి , తండ్రి చనిపోవడం ఇలా సమంతని అనేక సమస్యలు చాలా ఇబ్బంది పెట్టాయి. ఇప్పుడిప్పుడే వాటి నుండి బయటపడుతున్న సమంత.. మా ఇంటి బంగారం అనే తెలుగు సినిమా ద్వారా రీ ఎంట్రీ ఇచ్చేందుకు సిద్ధమైంది. ఈ సినిమా ద్వారా నిర్మాతగా కూడా పరిచయం కానుంది. ఈ క్రమంలోనే సమంత సినీ రంగంలోకి వచ్చి 15 ఏళ్లు పూర్తి కావడంతో తన ఇన్ స్టాగ్రామ్ లో ఫోటోలను పంచుకుంటూ కృతజ్ఞతలు తెలిపింది. జీవితంలో ఎన్నో సవాళ్లని ఎదుర్కొన్న సమంత ఎంతో మంది మహిళలకు ఆదర్శంగా నిలుస్తోంది.



## సిరాజ్‌తో డేటింగ్‌పై నోరువిప్పిన బిగ్‌బాస్ బ్యూటీ

ఇండియన్ స్టార్ క్రికెటర్‌లు, బాలీవుడ్ హీరోయిన్‌ల మధ్య డేటింగ్ వార్తలు రావడం సహజమే అన్న విషయం తెలిసిందే. ఇప్పటికే పలువురు క్రీడ ప్రముఖులు సినీ నటుల మధ్య వార్తలు రాగా.. అందులో కొన్ని నిజం కూడా అయ్యాయి. అయితే తాజాగా స్టార్ క్రికెటర్ మొహమ్మద్ సిరాజ్‌తో బిగ్‌బాస్ 13 ఫేమ్ నటి మహిరా శర్మ డేటింగ్‌లో ఉన్నట్లు వార్తలు వైరల్ అయ్యాయి. దీనికి ముఖ్య కారణం సిరాజ్, మహిరాలు ఇన్‌స్టాగ్రామ్ ఒకరినొకరు ఫాలో అవ్వడమే. అయితే ఈ ఫాలోయింగ్ లైక్‌ల వరకు వెళ్లడంతో వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారా అని గాసిప్స్ స్టార్ట్ అయ్యాయి. అయితే ఈ పుకార్లపై తాజాగా స్పందించింది మహిరా శర్మ. బాలీవుడ్ మీడియాకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆమె మాట్లాడుతూ.. నేను ఎవరినీ డేట్ చేయడం లేదు. సిరాజ్‌తో డేటింగ్ అంటూ వస్తున్న వార్తలు నిజం కాదు. పబ్లిక్ ఫిగర్‌గా ఇలాంటి పుకార్లను ఎదుర్కోవడం సర్వసాధారణం. అభిమానులు తమకు నచ్చిన విధంగా ఎవరితోనైనా లింక్‌లు పెడుతారు. ఇంతకుముందు బిగ్ బాస్‌లో ఉన్నప్పుడు కూడా ఇలాంటివి జరిగాయంటూ మహిరా చెప్పుకొచ్చింది.



## టాలీవుడ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్న సోనాక్షి సిన్హా

హిట్టు, ఫ్లాప్‌లతో సంబంధం లేకుండా వరుసగా సినిమాలు చేసుకుంటూ వెళుతున్నాడు సుధీర్ బాబు. గతేడాది హరోంహర, మా నాన్న సూపర్ హీరో సినిమాలతో ప్రేక్షకుల ముందుకు రాగా.. ఇవి మిక్స్‌డ్ టాక్‌తో బాక్సాఫీస్ వద్ద నిరాశపరిచాయి. దీంతో ఎలాగైన హిట్ కొట్టాలనే కసితో ప్రస్తుతం జటాధర అనే సినిమా చేస్తున్నాడు. మైథాలాజీ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమాకి వెంకట్ కల్యాణ్ కథనందిస్తూ దర్శకత్వం వహిస్తుండగా.. తెలుగు, హిందీ బైలింగ్యువల్ ప్రాజెక్ట్‌గా ఈ సినిమా రాబోతుంది. అయితే ఈ సినిమాకు సంబంధించి ఒక క్రేజీ అప్‌డేట్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారింది. ఈ సినిమాతో బాలీవుడ్ నటి సోనాక్షి సిన్హా తెలుగు ఇండస్ట్రీలోకి ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. మార్చి 08 నుంచి సోనాక్షి జటాధర షూటింగ్‌లో పాల్గొనబోతున్నట్లు సమాచారం. కాగా దీనిపై చిత్రబృందం నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఇటీవలే హీరమండి: డైమండ్ బజార్ అనే వెబ్ సిరీస్‌తో వచ్చి సూపర్ హిట్ అందుకుంది సోనాక్షి.

## బిగ్‌బాస్9 సీజన్‌కు హోస్ట్‌గా విజయ్‌దేవరకొండ



బుల్లితెర రియాలిటీ షో బిగ్ బాస్ తెలుగుకి ప్రేక్షకులలో మంచి ఫాలోయింగ్ ఉన్న విషయం తెలిసిందే. ఇప్పటివరకు 8 సీజన్‌లు విజయవంతంగా కంప్లీట్ చేసుకున్న ఈ షో 9వ సీజన్‌కి సిద్ధమవుతుంది. ఇక 9వ సీజన్ మరింత రసవత్తరంగా ఉండబోతున్నట్లు తెలుస్తుంది. ఇదిలావుంటే కొత్త సీజన్‌కి కొత్త హోస్ట్ రాబోతున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఇప్పటికే వచ్చిన 8 సీజనలలో మొదటి సీజన్‌కి అగ్ర కథానాయకుడు ఎన్టీఆర్ హోస్ట్ చేయగా ఆ తర్వాత వచ్చిన సెకండ్ సీజన్‌కి నాని వ్యాఖ్యతగా వ్యవహారించాడు. ఇక మూడవ సీజన్ నుంచి ఇప్పటివరకు సక్సెస్‌ఫుల్ హోస్ట్‌గా రాణిస్తున్నాడు కింగ్ నాగార్జున. అయితే తాజాగా వచ్చే కొత్త సీజన్‌కి టాలీవుడ్ స్టార్ హీరో విజయ్ దేవరకొండ హోస్ట్‌గా చేయబోతున్నట్లు తెలుస్తుంది. దీపికి సంబంధించిన వార్తలు ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ఈ వార్త విన్న విజయ్ అభిమానులు సోషల్ మీడియాలో ట్రెండ్ చేయడం మొదలుపెట్టారు. కాగా ఇందుకు సంబంధించి బిగ్ బాస్ నుంచి అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. విజయ్ సినిమాల విషయానికి వస్తే.. ప్రస్తుతం గౌతమ్ తిన్ననూరితో కింగ్‌డమ్ అనే సినిమాలో నటిస్తున్నాడు.

## మాధురిని రక్తంవచ్చేలా ముద్దుపెట్టిన హీరో



బాలీవుడ్ స్టార్ హీరోయిన్ మాధురి దీక్షిత్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. తన నటనతో 1980-90ల్లో బాలీవుడ్‌ని ఓ ఊపు ఊపేసింది. దాదాపు 70కి పైగా చిత్రాల్లో నటించిన ఈ ముద్దుగుమ్మ తన డ్యాన్స్‌తో పాటు న టనతో ప్రేక్షకుల్ని కట్టిపడేసింది. అయితే 'బాలీవుడ్ డ్యాన్సింగ్ క్వీన్'గా పేరు తెచ్చుకున్న ఈ ముద్దుగుమ్మ కెరీర్‌లో కూడా ఒక మరిచిపోలేని చేదు సంఘటన ఉంది. తన కెరీర్‌లో బిగినింగ్ టైంలో వినోద్ ఖన్నాతో చేసిన ఒక మూవీలో ఈ ఘటన జరిగింది. 1984లో "అబోధ్" సినిమాతో బాలీవుడ్‌లో అడుగుపెట్టింది మాధురి దీక్షిత్. తొలి సినిమాతోనే మంచి గుర్తింపు తెచ్చుకుంది ఈ నటి. అయితే 1988లో బాలీవుడ్ సీనియర్ నటుడు వినోద్ ఖన్నా ప్రధాన పాత్రలో వచ్చిన చిత్రం దయావన్. 1987లో కమల్ హాసన్ నటించిన బ్లాక్ బస్టర్ చిత్రం నాయకన్ సినిమాకి ఇది రీమేక్‌గా తెరకెక్కింది. ఈ చిత్రంలో మాధూరి కథానాయికగా నటించగా.. ఫిరోజ్ ఖాన్ దర్శకత్వం వహించాడు. అయితే ఈ సినిమా షూటింగ్‌లో భాగంగా వినోద్ ఖాన్నా మాధూరి పెదవులు కొరకడం అప్పట్లో పెద్ద వివాదానికి దారి తీసింది. చిత్ర షూటింగ్‌లో భాగంగా.. ఆజ్ ఫిర్ తుమ్ పే ప్యార్ ఆయా హైపాట చిత్రీకరిస్తుండగా.. వినోద్ మాధురిని ముద్దు పెట్టుకోవాల్సి వచ్చింది. అయితే ఈ సీన్ కంప్లీట్ అయ్యి దర్శకుడు కట్ చెప్పిన అనంతరం కూడా వినోద్ మాధూరిని ముద్దు పెట్టుకోవడం ఆపకపోగా.. ఆమె పెదవి కొరకడంతో రక్తం కారి ఆమె ఏడ్చినట్లు నివేదికలు తెలిపాయి. దీంతో షూటింగ్ అనంతరం మాధురికి వినోద్ క్షమాపణలు చెప్పినట్లు సమాచారం.

Printed, Published and Edited by Makam Gangadhar, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Owned by Makam Gangadhar and Printed at MGR Publications, H.No. 11-13-1100, Dwarakanagar Colony, Saroornagar, Ranga Reddy Dist. 500 035. T.S. Editor & Managing Director: Makam Gangadhar +919393446188, RNI No. APTEL/2012/45151.